ANDHRA JYOTI, VIJAYAWADA Regd.No HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones : 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

121874

సంపుటి 16
సంచిక 87

విజయవాడ, సెప్టెంబరు 27, 1975 శనివారం

6 పేజీలు
25 పైసలు

మీకో పుస్తకం ఉచితం!

ముచ్చటైన మూడు రంగుల ముఖచిత్రంతో అందముగా ముద్రించబడిన "యాత్రికుని మార్గం" అనే పుస్తకం మీరు ఉచితంగా కావాలనుకొంటే మీ చిరునామా మాకు తెల్పండి. పోస్టు ఖర్చులు మేమే భరించి మీ కా అంద మైన పుస్తకాన్ని ఉచితంగా పంపుతాము.

ఫార్ కార్నర్స్, పోష్టుబాక్సు 315.
FAR CORNERS. విజయవాడ-2.

విద్యావనం రజతోత్సవ సభలు

1976 జనవరిలో విద్యావనం రజతోత్సవము మరియు కులపతి శ్రీ యలమంచిలి వెంకటేశ్వరరావుగారి షష్టిపూర్తి మహోత్సవము జరుపుటకు నిర్ణయించటమైనది. విద్యావనంలో చదివిన పూర్వ విద్యార్థులు, ఇంకను విద్యావనంతో సంబంధంవున్న మిత్రులు తమ తమ అడ్రసులను శ్రీ వై. నారాయణరావు, విద్యావనం, పామర్రు, కృష్ణా జిల్లా — పిన్ : 521157 నకు తెలియజేయగోరుచాము.

ఇట్లు,
రజతోత్సవ ఆహ్వాన సంఘం

ఒకే తరహా పనిచేసే స్త్రీ పురుషులకు సమానంగా వేతనాల చెల్లింపు

గ్రామీణ బ్యాంకుల స్థాపన, ట్రక్కులకు జాతీయ పర్మిట్లకై వీలు కల్పిస్తూ

రాష్ట్రపతిచే మూడు ఆర్డినెన్స్‌ల జారీ

"ఈ మధ్య కథలు, నవలలు చదవడం మానేశాను. నాలుగిళ్ళలో పనిచేసే పని మనిషిని పెట్టుకున్నాను. ఆమె రోజూ ఓ ఇంటికథ చొప్పున చెబుతూ వుంటుంది!"

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26— "ఒకే పని లేక ఒకే తరహా పనికి స్త్రీ పురుషులకు సమాన వేతనాలు" చెల్లించాలని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు ఆర్డినెన్స్ జారీచేశారు.

ఒకే పని లేక ఒకే తరహాకు చెందిన పనిచేసే స్త్రీలు, పురుషులలో ఒకరికి ఇచ్చే వేతనంకన్నా తక్కువ మరొకరికి ఏ యజమాని చెల్లించరాదని ఈ ఆర్డినెన్సు ఆదేశిస్తున్నది.

ఈ ఆర్డినెన్స్‌కు పూర్వం, ఒకే పని లేక ఒక తరహా పనిచేసే స్త్రీలు, పురుషులకు వేర్వేరు రేట్లపై వేతనాలు చెల్లిస్తున్న సందర్భాలలో అందులో ఎక్కువ రేటు వేతనాన్ని పనివారందరికి చెల్లించవలసి వుంటుంది.

సమానవేతనాల చెల్లింపును అమలుజరపడంవల్ల, నియామకం విషయంలో స్త్రీలు వివక్షతకు గురికాకుండా చూసేందుకై, ఈ ఆర్డినెన్స్‌లో కట్టుదిట్టాలున్నాయి.

ఒకేపని లేక ఒకే తరహాకు చెందిన పనికై నియామకం చేసే సందర్భంలో, స్త్రీలను నియమించరాదని చట్టం నిషేధించిన, లేక అంక్షలు విధించిన సందర్భాలలో మినహా, స్త్రీలపట్ల వివక్షత చూపరాదని ఆర్డినెన్స్ నిర్దేశిస్తున్నది.

ప్రభుత్వేతరులకై విధానంగా నిర్ణయించే షెడ్యూలు కులాలు, తెగలు, మాజీ సైనికులు, రిటైర్డ్ అయిన పనివారికి కల్పించిన రిజర్వేషన్లకు ఈ ఆర్డినెన్స్ వల్ల భంగం కలుగరాదనే విషయం కూడా అందులో వున్నది.

స్త్రీలకు ఉద్యోగావకాశాలను పెంపొందించే నిమిత్తం సలహా సంఘాలను ప్రభుత్వంనియమించడానికి ఆర్డినెన్స్ వీలు కల్పిస్తున్నది. ఈ కమిటీలో 10 మంది సభ్యులుండాలని, వారిలో సగంమంది స్త్రీలు వుండాలని ఆర్డినెన్స్ నిర్దేశిస్తున్నది.

ఈ ఆర్డినెన్స్ నిబంధనలు అమలు జరపడం లేదన్న ఫిర్యాదులను విచారించడానికి, ఒక తరహా ఉద్యోగాల కోటా అనే వివాదాల పరిష్కారానికి అధికారులను నియమించడం జరుగుతుంది.

ఈ ఆర్డినెన్స్ నిబంధనలను ఏ కంపెనీ అయినా ఉల్లంఘిస్తే, ఆ కంపెనీ వ్యవహారాల నిర్వహణకు బాధ్యుడైన ప్రతి వ్యక్తి, ఆ కంపెనీ దోషులుగా పరిగణింపడం జరుగుతుంది.



న్యూఢిల్లీలోని తన నివాసభవనంలో బాయ్ స్కౌట్స్, గర్ల్ గైడ్స్‌లను వుద్దేశించి ప్రసంగిస్తున్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి

'సిమ్లా ఒప్పందాన్ని చిత్తశుద్ధితో అమలు పరచాలి'

ఉపఖండంలో శాంతికి అదే ఉత్తమ ప్రాతిపదికఅని రాష్ట్రపతి అభివర్ణన

బుడాపెస్ట్, సెప్టెంబర్ 26— సిమ్లా ఒప్పందాన్ని చిత్తశుద్ధితో అమలుజరపడమే భారత ఉపఖండంలో సుస్థిర శాంతికి ఉత్తమ ప్రాతిపదిక కాగలదని రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఉద్ఘాటించారు.

హంగరీ అధ్యక్షుడు లాసోంజీ నేటి రాత్రి తన గౌరవార్థం ఇచ్చిన ఒక విందులో ప్రసంగిస్తూ రాష్ట్రపతి ఈ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

సంఘర్షణపై కాక సహకార విధానంలో ఉపఖండ దేశాలమధ్య స్నేహ సంబంధాలు పెంపొందాలన్నదే ఇండియా అభిమతమని, ఈ దేశాల సంబంధాలు పరస్పర సుహృద్భావం, విశ్వాసంఅన్నవి ప్రాతిపదికగా పెంపొందాలన్నదే ఇండియా ఆకాంక్ష అని ఆయన పునరుద్ఘాటించారు.

న్యాయ, అభివృద్ధి, సుస్థిరత, శాంతి ప్రపంచం అంతటా నెలకొనడానికి అవసమైన నూతన వాతావరణాన్ని ఏర్పాటుచేయడానికి అనువైన నూతన వాతావరణాన్ని సృష్టించడానికి శాంతిప్రియ దేశాలన్నీ కృషి జరపాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

హెల్సింకిలో జయప్రదంగా జరిగిన యూరోపియన్ రాజ్యాల సమావేశం సాధించిన ఫలితాలను రాష్ట్రపతి ప్రశంసించి, ఇంతవరకు సంఘర్షణలలో మునిగిన యూరపు ఖండానికి హెల్సింకీ సమావేశం కొత్త అధ్యాయాన్ని సృష్టించిందని అన్నారు.

ప్రస్తుతం అగ్రరాజ్యాల మధ్య ఉద్రిక్తతలు సడలింపు ధోరణి కన్పించడం పట్ల ఆయనహర్షాన్నిప్రకటించి, ఈధోరణి అన్ని ప్రాంతాలకు, అన్ని దేశాలకు వ్యాపించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

గ్రామీణ బ్యాంకుల ఏర్పాటుకుఆర్డినెన్స్

దేశంలో గ్రామీణ బ్యాంకుల ఏర్పాటుకు రాష్ట్రపతి నేడు ఒక ఆర్డినెన్స్ జారీచేశారు.

లోటు దశగా అక్టోబర్ రెండవ తేదీన ఉత్తరప్రదేశ్‌లో రెండు, హర్యానా, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో ఒక్కొక్కటి మొత్తం ఐదు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను నెలకొల్పుతారు.

మొత్తం తొమ్మిది జిల్లాలలో ఈ బ్యాంకుల కార్యకలాపాలు కొనసాగుతాయి.

ఈ బ్యాంకులను మొర్దాబాద్‌లో సిండికేట్ బ్యాంక్, గోరఖ్‌పూర్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జైపూర్‌లో యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్, చివానిలో పంజాబ్ నేషనల్ బ్యాంక్, మాల్దాలో యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నెలకొల్పుతాయి.

1975 సంవత్సరాంతానికి ఇతర కేంద్రాలలో మరి 10 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను నెలకొల్పాలని తలపెట్టారు.

ట్రక్కులకు జాతీయ పర్మిట్లు

1989 మోటారు వాహనాల చట్టాన్ని సవరిస్తూ రాష్ట్రపతి నేడు జారీ చేసిన మరో ఆర్డినెన్స్‌వల్ల, మరింత త్వరితంగా దేశమంతటా సరకుల రవాణా పరోహదకరంగా జాతీయ పర్మిట్ల జారీకి అవకాశం ఏర్పడింది.

రోడ్డు రవాణాపైగల ఆంక్షలన్నిటిని తొలగించి దేశవ్యాప్తంగా నిరాఘాటంగా ట్రాఫిక్‌కు ఈ ఆర్డినెన్స్ వీలుకల్పిస్తుంది.

ప్రధాని నూతన ఆర్థిక కార్యక్రమంలోని చర్యలలో ట్రక్కులకు జాతీయ పర్మిట్ల జారీ కూడా వున్నది.

పంపిణీలో వినియోగదారుల ప్రయోజనాలకు పూర్తి రక్షణ

పథకం సిద్ధమైనట్టు శ్రీ టి. ఎ. పాయ్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26—పంపిణీ విధానాన్ని మెరుగుపర్చడానికి ప్రభుత్వం విస్తృతమైన పథకాన్ని రూపొందించింది. వినియోగదారుల ప్రయోజనాలను కాపాడడం, వ్యాపారం నీతి నియమబద్ధంగా జరిగేటట్టు చూడడానికి బిల్లును రూపొందించడం పథకంలో ఒక భాగం.

రాష్ట్ర సహకార మంత్రుల సమావేశాన్ని కేంద్ర సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి శ్రీ టి.ఎ. పాయ్ ప్రారంభిస్తూ ఈ విషయాలు తెలియజేశారు.

సమావేశం రెండు రోజులపాటు జరుగుతుంది.

రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతించి ఈ పథకం రూపొందించబడిందని, ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ సహకార విధానానికి అనుగుణంగా చేయడానికి సహకార సంఘాల ద్వారా సరకుల పంపిణీ జరిగేందుకు వీలుగా వాటిని సహకార రంగంలోనే ఉత్పత్తి చేయడానికి కేటాయించదలచినట్టు కూడా ఆయన వివరించారు.

కొన్ని నిర్దిష్టమైన సరకుల విషయంలో పంపిణీని పటిష్టం చేయడానికి సమాన పథకాలు సిద్ధమైనాయని ఆయన తెలియజేశారు.

ఇండియా ఫెర్టిలైజర్ కార్పొరేషన్ హాజీ ఫైనాన్షియల్ మేనేజరు శ్రీ ఆర్. శ్రీనివాసన్ సెప్టెంబర్ 24వ తేదీన మరణించినట్టు మద్రాసు వార్త.

నెలరోజులలోగా ప్రభుత్వ విద్యా సంస్థలలో క్షాళన పూర్తి

ప్రయివేట్ సంస్థల విషయం కూడా పరిశీలనలో వున్నట్టు రాష్ట్రమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 26— రాష్ట్రంలో ప్రభుత్వం నిర్వహించే విద్యా సంస్థల నుంచి అవినీతిపరులు, అసమర్థులైన నాన్-గెజిటెడ్ ఉపాధ్యాయులు, అధ్యాపకేతర సిబ్బందిని ఏరివేసే కార్యక్రమం నెలరోజులలోగా పూర్తిఅవుతుందని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎమ్.వి. కృష్ణారావు నేడు ప్రకటించారు.

డి. ఇ. ఓ. ఒక కళాశాల ప్రిన్సిపాల్, వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్‌తో జిల్లాస్థాయి పరిశీలక సంఘాలను ఏర్పాటుచేసినట్టు ఆయన వివరించారు.

ఈ కమిటీలు ప్రతి నాన్ గెజిటెడ్ టీచర్, అధ్యాపకేతర ఉద్యోగి సర్వీసు రికార్డును పరిశీలించి 'ఏరివేయ దగిన" ఉద్యోగి పేరును సిఫారసు చేయగలదని శ్రీ కృష్ణారావు తెలియజేశారు.

ప్రయివేట్ విద్యా సంస్థలకు కూడా ఇలాంటి ప్రమాణాన్నే అమలుపర్చడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, త్వరలో నిర్ణయం గైకొనగలదని ఆయన ప్రకటించారు.

విద్యా సంస్థల ప్రతినిధులు: జిల్లా పరిషత్ డిప్యూటీ సెక్రటరీ, డి. ఇ. ఓ., గెజిటెడ్ ఇన్‌స్పెక్టర్లతో కమిటీ ఏర్పడగలదని, ప్రయివేట్ విద్యా సంస్థలలోని అవినీతిపరులు, అసమర్థులైన వారిని ఏరివేయడానికి చర్యలు గైకొనగలదని విద్యా మంత్రి పేర్కొన్నారు.

జిల్లా పరిషత్, పంచాయతి సమితి, మునిసిపల్, ఎయిడెడ్ పాఠశాలలు, కాలేజీలు ఈ కమిటి పరిశీలన పరిధిలోకివస్తాయని ఆయన వివరించారు.

క్షాళన ప్రతిపాదనలను ఆంధ్ర, ఉస్మానియా యూనివర్సిటీలు ఆమోదించాయని, వెంకటేశ్వర యూనివర్సిటీ ఆమోదించవలసి వున్నదని ఆయన పేర్కొన్నారు.

హాస్టల్స్‌కు సప్లయిలు

ప్రభుత్వం నడిపే విద్యార్థి వసతి గృహాలకు తృణ ధాన్యాలు, చింతపండు, ఖాద్యతైలాలు సప్లయి చేయనున్నట్టు ఆయన ప్రకటించారు.

ప్రభుత్వం విడుదల చేసిన పాఠ్య పుస్తకాలలో గైడ్స్ కూడా తీసుకొని తీరాలని పుస్తక విక్రేతలు వరతులు పెడుతున్నారన్న సంగతి యదార్థమేనని, ప్రతి పాఠశాల, కళాశాల సహకార సంఘాలను ఏర్పాటుచేసుకొంటే అలాంటి అవినీతి సమసిపోతుందని శ్రీ మండలి అన్నారు.

40 కిలోల కొండచిలువ

గ్వాలియర్, సెప్టెంబరు 26— ఇక్కడ గుజ్రీమహల్ పురావస్తు ప్రదర్శనశాల సమీపంలో మొన్న మేకను మింగుతున్న 40 కిలోల బరువుగల కొండచిలువను ఇ. ఎస్. ఐ. కి చెందిన ఉద్యోగి శ్రీ పురాన్ పట్టుకున్నాడు.

15 కిలోల బరువుగల ఆ మేకను ఆ కొండచిలువ దాదాపు మింగివేసింది. వెనుక కాళ్ళుమాత్రం కొద్దిగా బయటకు కన్పిస్తున్నాయి.

శ్రీ పురాన్ తన సహచరునితో కలసి పోదలోంచి ఆ చిలువను బయటకు తీసి, మేక కాళ్ళు పట్టుకుని బయటకు లాగివేశారు. అప్పటికి మేకకు ఊపిరి పుంది. అయితే కొద్ది గంటలలోనే ఆ మేక చనిపోయింది.

ఆ కొండచిలువను స్థానిక జంతు ప్రదర్శనశాలకు ఇవ్వాలని ఆయన భావించాడు

ఆ కొండ చిలువ వయస్సు 10 సంవత్సరాలు వుండవచ్చునని ఆయన చెప్పాడు.

ఈజిప్టుకు అమెరికా ఆయుధ సహాయంపై త్వరలో చర్చలు

—ప్రెసిడెంట్ ఫోర్డు వెల్లడి

లాస్ ఏంజిలిస్, సెప్టెంబర్ 26 — ఈజిప్టుకు ఆయుధాలు సప్లయి చేయవలసిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉన్నదన్న అభిప్రాయాన్ని అమెరికా అధ్యక్షుడు జెరాల్డ్ ఫోర్డ్ ప్రకటించి, ఈ సమస్యపై త్వరలో చర్చలు ప్రారంభంకాగలవని ఇక్కడ వెల్లడించారు.

"లాస్ ఏంజిలిస్ టైమ్సు" సంపాదక వర్గంతో గత వారాంతం జరిపిన సమావేశంలో ఫోర్డ్ ఈ విషయం వెల్లడించారు.

ఈజిప్టుకు ఆయుధాలను సరఫరా చేసే విషయంలో అమెరికాకు కొంత బాధ్యత ఉన్నదన్న పోర్డువ్యాఖ్య పట్ల విదేశాంగ శాఖ అధికారులు ఆశ్చర్యాన్ని ప్రకటించినా, ఈ సమస్యపై చర్చలు జరుగనున్నవన్న వివరాన్ని మాత్రం ధ్రువపరచారు.

సోవియెట్ యూనియన్‌తో ఏర్పడిన విభేదాల ఫలితంగా ఈజిప్టు ఆయుధాలకై అమెరికా వైపుకు తిరిగినట్టు ఈ పత్రిక పేర్కొన్నది.

ఈజిప్టుకు ఆయుధాల సరఫరా చేయని పక్షంలో దాని భద్రతకు భంగం కలుగగలదన్న అభిప్రాయాన్ని కూడా ఫోర్డు వ్యక్తం చేశారు.

ప్రెసిడెంట్ సాదత్ వచ్చే నెలలో వాషింగ్టన్ సందర్శించగలరని తెలుస్తున్నది.

విజయవాడలో బోగస్ రేషన్ కార్డులకై తనిఖీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 26— కడచిన రెండు రోజులుగా బోగస్ చక్కెర గుర్తింపు కార్డులను కనుగొనేందుకు విజయవాడలో పెద్దఎత్తున తనిఖీ కార్యక్రమం జరుగుతున్నది.

విజయవాడ సబ్ కలెక్టరు శ్రీ ఎ. వి. ఎస్. రెడ్డి నేడు ఒక ఖత్రా ప్రకటనలో ఈ విషయం తెలియజేశారు.

ప్రతి ఇంటికి వెళ్ళి జరుపుతున్నతనిఖీ వల్ల ఇప్పటికే పెద్ద సంఖ్యలో బోగస్ కార్డులు బయటపడ్డాయని ఆయన తెలియజేస్తూ, అక్టోబరు రెండవ తేదీ లోగా లాయిరా ఆఫీసులో బోగస్ కార్డులను స్వచ్ఛందంగా అప్పగించాలని శ్రీ రెడ్డి తమ ప్రకటనలో కోరారు.

బోగస్ కార్డులను ఎంత ప్రయత్నించి నప్పటికీ దాచివేయడం సాధ్యంకాదనీ, నిర్ణీత గడువులోగా స్వచ్ఛందంగా బోగస్ కార్డులు అప్పగించేవారిపై చర్య ఏదీ గైకొనడం జరగదని సబ్ కలెక్టరు హామీ యిచ్చారు. ఒకవేళ కార్డులను పొరవేసినప్పటికీ, తమ వద్ద కార్డులు లేవని చెప్పినప్పటికీ, వారు శిక్షనుంచి తప్పించుకోజాలరని ఆయన హెచ్చరించారు.

అందువల్ల బోగస్ కార్డులను దాచివేయడమో లేదా పారవేయడమో చేసే బదులు వాటిని అధికారులకు అప్పగించడం మంచిదని ఆయన సలహాఇచ్చారు.

శ్రీ రెడ్డి మరో ప్రకటనలో ప్రజలనుంచి ఫిర్యాదులు వచ్చేవిధంగా వ్యవహరించవలదని చౌకదుకాణాల డీలరను హెచ్చరించారు. చౌకదుకాణాలలో బ్లాక్ మార్కెటింగ్ జరుగుతున్నదన్న ఫిర్యాదులు ప్రజలనుంచి వస్తున్నవని. ఇలాంటి అవకతవకలు తమ దృష్టికి వస్తే, డీలర్ షిప్‌ను రద్దుచేసి, బలహీనవర్గాలకు చెందిన వేరొకరికి ఇవ్వడం జరుగుతుందని ఆయన తమ ప్రకటనలో స్పష్టం చేశారు.

విద్యార్థులలో సమాజసేవా భావం పెంపుదలకు పథకం

రాష్ట్ర మంత్రివర్గం ఉపసంఘం నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబరు 26— వెనుకబడిన కులాల విద్యార్థులకు వర్తమాన సంవత్సరంలో స్కాలర్‌షిప్పులు, పాఠ్య పుస్తకాలను ఉచితంగా సప్లయి చేయడానికి అదనంగా 38 లక్షలు కేటాయించతగునని విద్యా, యువజన సంక్షేమ వ్యవహారాలపై మంత్రివర్గం ఉపసంఘం సిఫారసు చేసింది.

ఉపసంఘం నిన్న సమావేశమైంది. సబ్ కమిటీసిఫారసును మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు విడుదలచేస్తూ, ఈ సంవత్సరం ఇంకా 16 వేలమంది షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు వసతి గృహాలు కల్పించే లక్ష్యంకోసం అవసరమైన నిధులను కేటాయించాలని కూడా ఉపసంఘం సూచించినట్టు పేర్కొన్నారు.

హాస్టల్ సౌకర్యాలకు లక్ష 91 వేల మంది అర్హులై వుండగా 28 వేలమందికి మాత్రమే లభించినవని ఆయన అన్నారు.

నవంబరు 14వ తేదీనుంచి యువజన వారోత్సవం జరపాలని కూడా ఆ కమిటీ సిఫారసు చేసింది.

సాంఘిక జీవితంలో విద్యార్థుల పాత్ర

విద్యార్థిలోకం అమలుపర్చడానికి సంకల్పించిన 12 అంశాల కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టేందుకుగాను అధికార స్థాయిలో కమిటీని ఉపసంఘం నియమించింది.

సంఘ సేవా కార్యక్రమాలలో యువజనులు పాల్గొనడానికి ఆచరణసాధ్యమైన సిఫారసులు చేసేందుకు మరొక కమిటీని కూడా నియమించారు.

అక్టోబరు 21వ తేదీలోగా నివేదిక సమర్పించాలని ఉపసంఘం రెండు కమిటీలను ఆదేశించింది.

వెనుకబడిన విద్యార్థులకు ప్రోత్సాహకరంగా శిక్షణ గరపడానికి హాస్టల్స్‌తో ఇంగ్లీషు, లెక్కలు, ఫిజికల్ సైన్సులలో ఆదనంగా టీచర్లను నియమించాలని మంత్రివర్గం ఉపసంఘం సూచించింది.

విద్యాసంస్థలలో ప్రవేశంకోరే దరఖాస్తులలో కులానికి సంబంధించిన ప్రస్తావన తొలగించాలని కూడా సూచించింది.

అన్ని విద్యాసంస్థలలో పరిపాలనా స్థాయిలలో అమలుపర్చడానికి సంకల్పించిన 12 అంశాలు :

విద్యార్థులు, ఉపాధ్యాయులు సక్రమంగా సకాలంలో విద్యాసంస్థలకుహాజరుకావాలి. వారు వారి విధి నిర్వహణలోనే గాక, ఇతర రంగాలలో నైతం నీతి, నిజాయితి, కష్టించి పనిచేసే భావాన్ని పెంపొందించుకొనేందుకు ప్రవర్తనా నియమావళిని రూపొందించుకొనాలి.

ఉపాధ్యాయులు సాంవత్సరికప్రణాళికలు రూపొందించుకొని అనుగుణంగా అమలుపర్చాలి.

విద్యార్థులకు క్రమపద్ధతిలో హోంవర్కు ఇవ్వాలి. సరిదిద్దడంలోపాటు ఇచ్చిన పని పూర్తిచేయకపోతే చర్యలు గైకొనాలి. విద్యార్థులలో అల్పజ్ఞానులకు చేయూత నివ్వాలి.

ఉపాధ్యాయులు విద్యా, విద్యేతర కార్యక్రమాలలో పాల్గొని కష్టించి పని చేయడంలో విలువను విద్యార్థులకు చెప్పాలి.

విద్యార్థులు పాఠశాలలో వున్నంత కాలం ప్రజాస్వామ్య విలువలను అవగతం చేసుకొనేటట్టు కృషి చేయాలి.

ఒడుదుడుకులకు లోనుకాకుండా కాపాడుతున్న విద్యా సంవత్సరం ప్రయోజనాలను కాపాడేందుకుగాను, పబ్లిక్ పరీక్షలు 1976 మార్చి-ఏప్రిల్ నెలలలోనే జరిపేందుకు వీలుగా 1976 ఫిబ్రవరి ఆఖరులోగా సిలబస్ పూర్తి చేయాలి.

పబ్లిక్ పరీక్షలు, స్కూలు పరీక్షలు పథకం ప్రకారం జరగాలి. ఈ పరీక్షలలో ఎలాంటి అవినీతికరమైన పద్ధతులనైనా తొలగించాలి.

ఈ 12 అంశాలలో మిగిలిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తలిదండ్రులకు మధ్య సంబంధాలకు, స్కూళ్ళ తనిఖీలు, ఆడిట్‌సర్టిఫికెట్, సూపర్‌వైజరి సిబ్బంది విధులకు సంబంధించినవి.

తాము సామాజిక న్యాయ సాధనకు పాటుపడగలమని విద్యార్థులుదీక్షబూనాలి.

వరద బాధితులకు ఇరాన్ విరాళం

టెహరాన్, సెప్టెంబరు 26— భారత దేశంలోని వరదబాధితుల సహాయార్థం ఇండియన్ రెడ్‌క్రాస్‌కు 25 వేల డాలర్ల విరాళంగా పంపవలసిందని "ఇరాన్ రెడ్‌లయన్" సంస్థను ఇరాన్ రాజు ఆదేశించారు.

'ప్రపంచంలో సమాన ఆర్థిక న్యాయానికి చిత్తశుద్ధితో కృషి'

సంపన్నదేశాలకు సమితిలో శ్రీ చవాన్ విజ్ఞప్తి

న్యూయార్క్, సెప్టెంబరు 26—సమితి జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంగైకొన్న నిర్ణయాలను చిత్తశుద్ధితో శీఘ్రంగా అమలుపర్చాలని భారత విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు సంపన్న దేశాలకు విజ్ఞప్తిచేశారు.

పట్టుదలను విడనాడి సహేతుక న్యాయం చేకూర్చే నూతన ఆర్థిక వ్యవస్థను నెలకొల్పే దిశలో కృషిచేయాలని, వైఖరిలో మార్పుకు వర్తమాన దేశాల నిర్దిష్టమైన చర్యలే తార్కాణమని ఆయన అన్నారు.

141 దేశాలకు ప్రాతినిధ్యంగల సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ చవాన్ ఇండియా విదేశాంగ విధానాన్ని విశదీకరించారు.

ప్రపంచం ఎదుర్కొంటున్న ఆర్థిక, రాజకీయ సమస్యల సమగ్ర స్వరూపాన్ని శ్రీ చవాన్ తన ప్రసంగంలో వివరించారు.

శ్రీ చవాన్ తన ప్రసంగంలో రెండు విషయాలకు సమితిలో సభ్యత్వం వుండాలని సూచించారు.

హిందుమహాసముద్రం, పశ్చిమాసియా, అంతర్జాతీయ సహకారం మున్నగు సమస్యలపై ఇండియా అభిప్రాయాలను శ్రీ చవాన్ వివరించారు.

సమితిలో కొత్తగా సభ్యత్వం దీక్షకు రించిన కేప్‌వర్డే దీవులు, నాపోలోమ్, ప్రిన్సిప్, మొజాంబిక్, రపూవాలకు స్వాగతం చెప్పారు.

అభివృద్ధికి సంబంధించిన సమస్యలు, అంతర్జాతీయ సహకారం మున్నగు సమస్యలపై ఇండియా అభిప్రాయాలను తీర్మానాలను సమీక్షించుతూ ప్రత్యేక సమావేశం సాధించిన విజయాలను అల్పంగా పరిగణించరాదని శ్రీ చవాన్ అన్నారు.

ఉపఖండం గురించి ప్రస్తావిస్తూ ఉపఖండంలోని దేశాలతో స్నేహ సంబంధాలను పటిష్టంచేసుకొనడానికి ఇండియా కృషిచేస్తున్నదని, వాణిజ్యం తదితర ఆర్థిక సంబంధాలలో అభివృద్ధికి లోబ్ద దేందుకు సిద్ధంగా వున్నట్టు ఆయన వివరించారు.

త్రికరణ శుద్ధిగా సిమ్లా ఒప్పందాన్ని అమలుపర్చడానికి ఇండియా పాటుపడిందని శ్రీ చవాన్ స్పష్టంచేశారు.



1975 సెప్టెంబర్ 27 శనివారం	1975 సెప్టెంబర్ 28 ఆదివారం
శ్రీ రాక్షస నామ సంవత్సర భాద్రపద బ॥ సప్తమి: రా॥ 11-51 మృగశిర: తె॥ 4-41 వర్జ్యం: ఏ॥ 9-58 నుంచి 11.35 వరకు	శ్రీ రాక్షస నామ సంవత్సర భాద్రపద బ॥ అష్టమి: రా॥ 11-12 ఆరుద్ర: తె॥ 4-38 వర్జ్యం: మ॥ 1-04 నుంచి 2-40 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

అధికార భాషగా తెలుగు

భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల పునర్నిర్మాణం జరిగిన తర్వాత, ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా చేయవలసి రావడంలో అసహజం లేదు. అది అనివార్యం కూడా.

తెలుగు ప్రజల ప్రయోజనాల పరిరక్షణకే ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. ఈ ప్రయోజనాలలో ఒకటి తెలుగు భాష సర్వతోముఖ వికాసానికి కృషి చేయడం. తెలుగును అధికార భాషగా చేయడం ద్వారా పరిపాలనతో ప్రజలకు సన్నిహిత సంబంధాలను కల్పించడం.

కడచిన ఇరవై ఏళ్ళుగా ఇందునిమిత్తం ప్రాథమిక ప్రయత్నాలు జరగకపోలేదు. 1966లో అధికార భాషా శాసనం చేయడం జరిగింది కూడా. కాని, దాని అమలు జరగవలసినంత సంతృప్తికరంగా జరగలేదన్న మాట కూడా నిజమే. ఈ విషయాన్ని క్రిందటి సంవత్సరం శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షుడుగా ప్రభుత్వం నియమించిన అధికార భాష కమిషన్ మొన్న తన మధ్యంతర నివేదికలో వెల్లడించింది.

ఉదాహరణకు, క్రిందటి సంవత్సరం ఉగాదినుంచి తాలూకా స్థాయిలో ప్రభుత్వ వ్యవహారాలను తెలుగులో జరపాలని ఉత్తర్వు జారీ అయింది. కాని, ఇది సరిగా అమలు జరగడం లేదని కమిషన్ జిల్లాలలో విస్తృత పర్యటనల తర్వాత కనుగొన్నది. అలాగే, ఈ ఏడాది ఉగాదినుంచి జిలా స్థాయిలో తెలుగును వినియోగించాలని ప్రభుత్వం ప్రకటించింది గాని, ఉత్తర్వులు జారీచేయలేదట. అయినప్పుడు, వచ్చే ఉగాదినుంచి రాష్ట్ర స్థాయిలో కూడా అన్ని వ్యవహారాలకు తెలుగునే ఉపయోగించాలని కమిషన్ చేసిన సిఫారసు అమలు జరగడ మన్నది దాదాపు అసాధ్య మనే చెప్పాలి. ఇందుకు వ్యవధి చాలదు, ప్రయత్నబలం కూడా చాల దనిపిస్తుంది.

తాలూకా స్థాయిలో సయితం సిబ్బందిలో, అధికారులలో పలువురు తెలుగు రానివారున్నారట, తెలుగులో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం అలవాటు లేనివారున్నారట, అసలు తెలుగును వాడడం న్యూనతగా భావించేవారు కూడా వున్నారట. పైగా, ఇందుకు అవసరమైన నిబంధనలు, నిఘంటువులు లేవట.

అన్నిటికంటె పెద్దప్రతిబంధకం తెలుగు టైప్‌రైటర్ కొరత. రాష్ట్ర స్థాయిలో తెలుగును ప్రవేశపెడితే కనీసం పది వేల టైపు రైటర్లు వెంటనే కావాలని వావిలాల కమిషన్ అంచనా వేసింది. ఇప్పుడున్నవి రెండు వేలు మాత్ర మే. అంచనామేరకు టైప్‌రైటర్లను సమకూర్చుకోవడానికి, సిబ్బందికి టైప్‌రైటింగ్‌లోను, షార్ట్‌హ్యాండ్‌లోను శిక్షణ ఇవ్వడానికి చాలా వ్యవధి కావాలి. పోతే, లినోటైపు యంత్రాలను సమకూర్చుకోవడం మరొక పని. ఇంకా ఎన్నో చట్టాలను తెలుగులోకి అనువాదం చేయించవలసిన పని అలాగే మిగిలిపోయింది.

కాని, ఇవన్నీ ఎప్పటికైనా జరగవలసిన పనులే. ప్రభుత్వం ఇప్పటికంటె ఎంతో చురుకుగా, దృఢదీక్షతో వ్యవహరిస్తే తప్ప ఇవి తేమలవు కూడా.

ప్రజల భాషలో ప్రభుత్వ వ్యవహారాలు జరగవలెనన్నది అవశ్యం ఆచరణలోకి రాదగిన సంస్కరణ; సందేహం లేదు. కాని, ఇదే సమయంలో ఇంగ్లీషు భాషతో తెగతెంపులు చేసుకోనజూడడం గాని, లేదా దాన్ని క్రమంగా అలక్ష్యం చేస్తూ పోవాలన్న దృక్పథం గాని ఎంతమాత్రం సమర్థించదగినవి కాదు. తెలుగుపై అభిమానం ఇంగ్లీషుపట్ల నిరాదరణకు కారణం కారాదు. అంతర్జాతీయ భాషగా ఇంగ్లీషు ప్రాధాన్యాన్నిబట్టి దాని అధ్యయనాన్ని కొనసాగించడం, మరింతగా ప్రోత్సహించడం అవసరం.

సంగ్రహ వార్తలు

ఆఫ్రికా ఖండంలో ప్రాబల్య సాధనకు చైనా ఎత్తుగడలు

మాస్కో, సెప్టెంబరు 26— తూర్పు ఆఫ్రికన్ దేశాలలో ప్రాబల్యాన్ని సాధించడానికి చైనా నాయకులు తంత్రాలు పన్నుతున్నారని సోవియెట్ వార్తా సంస్థ టాస్ వ్యాఖ్యానించింది.

టాంజానియా, జాంబియాల మధ్య పెకింగ్ సహాయంతో నిర్మింపబడిన రైలు మార్గం తమ లక్ష్య సాధనకు ఎంతగానో ఉపకరింపగలదని పీకింగు భావిస్తున్నట్టు కూడా టాస్ వివరించింది. ఈ రైల్వే నిర్వహణకుగాను నిపుణుల ముసుగులో తమ సైనిక నిపుణులను ప్రవేశపెట్టడానికి చైనా ప్రయత్నిస్తున్నదని టాస్ ఆరోపించింది.

కారు ప్రమాదాలలో మొత్తం రెండున్నరకోట్లమంది మృతి

పారిస్, సెప్టెంబరు 26— మోటారు కారును సృష్టించడం జరిగినప్పటినుంచి సంభవించిన ప్రమాదాలలో ఇంతవరకు మొత్తం రెండున్నరకోట్లమంది మరణించడం జరిగింది.

రోడ్డు ప్రయాణాలలో భద్రతకు సంబంధించి ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ సమావేశంలో అమెరికన్ నిపుణుడొకడు నిన్న ఈ విషయం వెల్లడించాడు.

అంటే ఈ శతాబ్దంలో జరిగిన అన్ని యుద్ధాలలోను కలిపి మృతిచెందినవారి సంఖ్యకంటె ఈ కారు బలిగొన్నప్రాణాల సంఖ్య అధికంగా వున్నదని ఆయన పేర్కొన్నాడు.

చారిత్రక పరిశోధనలకు ఫోర్డు ఫౌండేషన్ గ్రాంటు

న్యూయార్క్, సెప్టెంబరు 26— చారిత్ర పరిశోధనల నిమిత్తం కిర్గిజక రాష్ట్రంలోని చారిత్రక పరిశోధనాసంస్థకు ఫోర్డు ఫౌండేషన్ 20 వేల డాలర్ల గ్రాంటును ప్రకటించింది.

ప్రపంచ ఆర్థిక సంబంధాలలో అవగాహనను పెంపొందించడం లక్ష్యంగా కొనసాగుతున్న మరి అయిదు పథకాలకు కూడా ఈ ఫౌండేషన్ గ్రాంట్లను ప్రకటించింది.

అక్రమంగా ఆయుధాలు కలిగివున్న 88 మంది అరెస్టు

ఢాకా, సెప్టెంబరు 26— అక్రమంగా ఆయుధాలు కలిగివున్నారన్న కారణంపై బంగ్లాదేశ్ పోలీసులు మరొక 88 మందిని అరెస్టు చేసినట్టు బంగ్లాదేశ్ రేడియో ప్రకటించింది. అక్రమ ఆయుధాల పట్టివేతకై సాగుతున్న తర్వాత ఫలితంగా గత వారంనుంచి మొత్తం 800 మంది అరెస్టయ్యారు.

సీటో దేశాల నిర్ణయంపై టాస్ వార్తా సంస్థ వ్యాఖ్య

మాస్కో, సెప్టెంబర్ 26— సీటో కూటమి సభ్యదేశాల మధ్య సహజంగా ఉన్న విభిన్నతలు, ఆ దేశాలలో సంభవిస్తున్న సహజ సాంఘిక పరిణామాలు ఆ కూటమి అంతరించిపోవడానికి కారణమని సోవియెట్ వార్తా సంస్థ "టాస్"నిన్న వ్యాఖ్యానించింది. సీటో వైఫల్యాన్ని నివారించడానికి తుది క్షణంవరకు జరిగిన యత్నాలు విఫలంకావడంలో దానిని రద్దు చెయ్యాలన్న నిర్ణయానికి సభ్యదేశాలు రాక తప్పలేదని టాస్ వ్యాఖ్యానించింది.

పశ్చిమగోదావరి జిల్లాలో విద్యాధికుల ఆదర్శం

వ్యవసాయంపట్ల యువ పట్టభద్రుల ఆసక్తి

[నిన్నటి సంచిక తరువాయి]

పరిచేలలో పుదుచుకు రెండు మొక్కలు చొప్పున దగ్గర దగ్గరగా పెపెన ఊడ్పే విధానాన్ని ఈ ఖరీఫ్‌వంట సమయంలో సల్లఖర్ల సమితికి చెందిన 18 గ్రామాలలోను, గణపవరం సమితిలో 29 గ్రామాలలోను, అకివీడు సమితిలో 26 గ్రామాలలోను భీమడోలు బ్లాకులో 25 గ్రామాలలోను, వ్యవసాయ శాఖ సిబ్బంది దగ్గరపుండి ఊడ్పించారు.

అదే విధంగా పోలవరం బ్లాకులో అరు గ్రామాలు, కొయ్యలగూడెం సమితిలో 16 గ్రామాలు, పెదపాడు బ్లాకులో 19 గ్రామాలు, విస్సాకోడేరు సమితిలో 20 గ్రామాలు, సమిశ్రగూడెం సమితిలో 28 గ్రామాలు, పెరవలి సమితిలో 32 గ్రామాలు, చింతలపూడికి చెందిన 20 గ్రామాలు, బుట్టాయిగూడెంకు చెందిన 11 గ్రామాలు, పెనుమంద్ర బ్లాకుకుచెందిన నాలుగు గ్రామాలలోని రైతులు కూడా పై విధానాన్ని చేపట్టారు.

ఈ నూతన పద్ధతిని అవలంబించడంవల్ల దుబ్బులు ఏపుగా ఎలకలసుపేసి అధిక ఫలసాయాన్ని అందజేయడానికి వీలు ఏర్పడగలదు. ఇంతేకాక, చేలకు చీడ పీడలు ఏర్పడినప్పుడు చేలను పాయలుగా ఏర్పాటుచేసుకొని క్రిమి సంహారక మందులు జల్లడానికి వీలుచిక్కుతుంది.

సామూహిక నారుమళ్ళు

ఈ జిల్లాలోని 15 బ్లాకులకు చెందిన 352 ఎకరాలలో అక్కడ భూసార పరిస్థితికి అనువైన వంగడాలను ఎన్నికచేసి వ్యవసాయశాఖవారు నారుమళ్ళను ఏర్పాటుచేశారు. ఈ చేలలో పెరిగిన నారును అయా ప్రాంతాలకు చెందిన గ్రామాలలో సామూహిక పద్ధతిలోసాగుచేసే రైతులకు అందజేశారు.

సాంద్ర వ్యవసాయ పథకం

సాంద్ర వ్యవసాయ పథకం రావీవంట సమయం నుంచి అమలులోకి వచ్చింది. అయినా, ఈ పథకాన్ని రైతులు అమలుపరచడానికి సుమారు రెండు సంవత్సరాలు పట్టింది.

తాడేపల్లిగూడెం తాలూకాకు చెందిన విప్పర, నర్సాపురం తాలూకాకు చెందిన ఆవంచ, భీమవరం తాలూకాకు చెందిన భీమవరం, అకివీడు, తణుకు తాలూకాకు చెందిన గుమ్మలిపాడువంటి గ్రామాలలో, తదితర ప్రాంతాలలోని యువ పట్టభద్రులు ఉద్యోగాల కోసం అన్వేషణ సాగించక, వారి స్వగ్రామాలలోనే వ్యవసాయాన్నే వృత్తిగా చేపట్టి అధునాతన పద్ధతులలో శాస్త్రీయంగా వ్యవసాయాన్ని కొనసాగించడం చెప్పుకొనదగిన విషయం.

సాంద్ర వ్యవసాయ పథకం అమలులోకి వచ్చింది లగాయతు వంట రెట్టింపు పండడంతో పాటు, వారి ఆదాయం కూడా ద్విగుణీకృతంగా పెరిగిందని అక్కడి రైతులు పేర్కొన్నారు.

ఒక్క విషయం ఇక్కడ చెప్పాలి: విప్పర గ్రామంలో పది సంవత్సరాల క్రితం నాలుగు ట్రాక్టర్లు వుండే, వాటిసంఖ్య ఇప్పుడు 35 వరకు పెరిగింది. ఆ గ్రామవాసి అయిన ఒక యువ కర్షకుడిని కలుసుకొనగా ఈ విధంగా తన వ్యవసాయ అనుభవాన్ని వివరించాడు:

తమ కుటుంబానికి 35 ఎకరాల భూమి వున్నదట. అయిదుగురు అన్నదమ్ములమని అన్నాడు. తాము వ్యవసాయాన్ని చేబట్టే సమయంలో 20 వేల రూపాయల అప్పు కలదట. సాంద్ర వ్యవసాయ పథకం అమలులోకి వచ్చిన తదనంతరం తాము వ్యవసాయాన్ని చేపట్టామని, అప్పును తీర్చడంతోపాటు ప్రస్తుతానికి 50 వేల రూపాయలను పిల్లలచేయడంతోపాటు ఒక ట్రాక్టరు కొనుగోలు చేశామని ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయంమీద నష్టం వస్తుందని చెప్పడం హాస్యాస్పదమైన విషయమని, స్వయంగా కష్టపడితే తగిన ఫలితం లభిస్తుందని అన్నాడు.

రైతు అప్పులో మునిగివున్నాడని చెప్పడం ఎంతవరకు వాస్తవం? అని ప్రశ్నించగా: ఈ రోజుల్లో రైతుకు ఎంత ఆదాయం వచ్చినా ఆ డబ్బును దాచుకొనడని, కొంత అప్పుచేసి మరి కొంత భూమిని కొనడమో లేక పశ్చిమాన్నలో కూడా అధునాతన పద్ధతులలో గృహాలను నిర్మించడం లేక వివాహాలను నిర్వర్తించడం జరుగుతున్నదని పేర్కొన్నాడు. అందువల్లనే రైతు ప్రతి సంవత్సరం వ్యవసాయ పెట్టుబడి కోసం అప్పులు చేయడం లేక ప్రభుత్వం యిచ్చే అప్పులపై ఆధారపడడం జరుగుతున్నదని ఆయన అన్నాడు.

—"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి, ఏలూరు.

సామూహిక నారుమళ్ళనుంచి రైతులు నారును తీస్తున్న దృశ్యం

జంటనగరాలలో ఆర్. టి. సి. ప్రయాణీకులకు షెల్టర్లు

—ఒక గడువులోగా నిర్మాణానికి పథకం

హైదరాబాద్, సెప్టెంబరు 26 — హైదరాబాద్, సికిందరాబాద్ జంట నగరాలలోని ముఖ్యకేంద్రాలలో ప్రయాణీకులకు షెల్టర్లు నిర్మించడానికి ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణాసంస్థ పథకాన్ని ప్రారంభించింది.

నిర్ణీత వ్యవధిలోగా లక్ష్యం పూర్తిచేసుకొనడానికి తలపెట్టిన ఈ పథకం క్రింద ఇప్పటికే వంద షెల్టర్లు నిర్మాణంలో కలవని, ఈ షెల్టర్లలో రూట్ వివరాలను తెలియజేస్తూ రూట్ అర్థర్సు ఏర్పాటుపరుతాయని, చివరి బస్సు, మొదటి బస్సు రాక పోకలలోసహా అన్ని బస్సుల వేళలను, సూచించేబోర్డులను నెలకొల్పగలమని ఆయన అన్నారు.

సర్వీసులను హేతుబద్ధం చేస్తూ వినియోగదారులకు సమర్థమైన సేవలు అందజేయడానికి కార్పొరేషన్ దృఢదీక్ష వహించిందని చైర్మన్ శ్రీ నరసింగరావు తెలియజేశారు.

ట్రాఫిక్ పోకడపై జంట నగరాలలో ప్రస్తుతం సర్వే జరుగుతున్నదని. ఈ సర్వే పూర్తి అయిన తదనంతర పటిష్టమైన చర్యలు గైకొనగలమని ఆయన పేర్కొన్నారు.

బస్సు బర్త్‌లను హేతుబద్ధం చేసేపథకాన్ని ఆర్. టి. సి. తయారుచేస్తున్నదని. పెక్కు దళాంశాల పద్ధతిలో గాక మూడు దళాంశాలకు పరిమితం చేయడానికి పథకం తయారవుతున్నదని చైర్మన్ అన్నారు.

బయట ప్రాంతాలకు వెళ్ళే బస్సుల కోసం సికిందరాబాద్‌లోఎలక్ట్రానిక్ స్టేషన్ (ప్రయాణీకులు బస్సులు దిగడానికి) ను నిర్మించడానికి యోచిస్తున్నట్టు. ఇందుపల్లగూడెంలో బస్ డిపోలో రద్దీ తగ్గుతుందని హైదరాబాద్, సికిందరాబాద్ డిపోలమధ్య ఫీడర్ సర్వీసులకు ప్రత్యేకంగా షటిల్ సర్వీసులను ప్రారంభించగలమని శ్రీ నరసింగరావు అన్నారు.

విజయవాడలో మూడున్నర కిలోల నల్లమందు పట్టివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 26— విజయవాడ ఒకటవటౌన్ పించిపేటలోని షమ్మీ అనేఅతని ఇంటిపైపోలీసులు నిన్న మధ్యాహ్నం దాడిచేసి మూడున్నర కిలోల నల్లమందు స్వాధీనం చేసుకున్నారు. అంతకు ముందు రాజమండ్రికి అక్రమ సరఫరాచేసిన పది కిలోల నల్లమందు కాలూరుగా భావింపబడుతున్న 6500 రూపాయల నగదును కూడా పోలీసులు ఆ ఇంటి నుంచి స్వాధీనం పరచుకున్నారు.

షమ్మీ పారిపోయాడు. అతని భార్య, తల్లి, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరిని, మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరిని అరెస్టు చేశారు.

ట్రాన్స్‌పోర్టు కంపెనీ పేరిట జూదగృహం

కెనాల్ రోడ్డులో తిరుమల లారీ సప్లయి ఆఫీసు అని బోర్డు వున్న ఆవరణపై పోలీసులు నిన్న దాడి చేసి 3500 రూపాయల నగదును, బ్రాకెట్ ఆటకు ఉపకరించే చీట్లను స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంగా డీసీపీ మహంతి సుబ్బారావు మరి నలుగురిని అరెస్టు చేశారు. తెనాలి, భీమవరం, గుడివాడ, పొన్నూరు పట్టణాలు బ్రాకెట్ ఆటకు ఇది కేంద్రంగా భావింపబడుతున్నది.

ఈ రెండు దాడులను పట్టణ డి. ఎస్. పి. శ్రీ వి. రామచంద్రుడు పర్యవేక్షణలో పశ్చిమ సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. రామమూర్తి తమ సిబ్బందితో నిర్వహించారు.

ఆటోనగరులోని ఒక గోడౌన్‌పై పోలీసులు దాడిచేసి రాతిపొడి కలిపి అమ్మడానికి పెట్టబడిన కత్తి ఎదుపులను పట్టుకున్నారు: ఈ సందర్భంగా ఒకరిని అరెస్టు చేశారు.

తూర్పు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. వెంకటేశ్వరరెడ్డి ఈ దాడిని డి. ఎస్. పి. శ్రీ వి. రామచంద్రుడు పర్యవేక్షణలో నిర్వహించారు.

మాజీ న్యాయమూర్తి శ్రీ ప్రత్తిపాటి సత్యనారాయణరావు మృతి

బెంగుళూరు, సెప్టెంబర్ 26—మద్రాసు హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ ప్రత్తిపాటి సత్యనారాయణరావు కొంత కాలం అస్వస్థులై పుండి మొన్న ఉదయం ఇక్కడ తమ కొడుకుని ఇంట్లో మృతి చెందారు. ఆయన వయస్సు 81 సంవత్సరాలు.

ఆయన మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి పదవీ విరమణ చేసిన తరువాత పెక్కు అధికార పదవులను నిర్వహించారు. గుంటూరులో ఆంధ్ర హైకోర్టు వున్న పుడు శ్రీ సత్యనారాయణరావు దానిలో ఒక అడ్వాక్ జడ్జిగా పనిచేశారు. యూనియన్ లా కమిషన్‌లో సభ్యుడుగా వ్యవహరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ లా కమిషన్‌కు తొలి అధ్యక్షులుగా నియమితులయ్యారు.

1970వ సంవత్సరం శ్రీ రావు పూర్తిగా ఉద్యోగ విరమణ చేయడానికి ముందు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా వ్యవహరించారు.

శ్రీ సత్యనారాయణరావుకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలువున్నారు.

రూపాయి విదేశీ మారక పథకం

పెల్లడికి ఆర్థిక మంత్రిత్వ శాఖ వర్గాల నిరాకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26 — ఏ యే దేశాల కరెన్సీలతో రూపాయికి మార్పిడి సంబంధాలు వుండేది, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా వెల్లడించడానికి ఆర్థిక మంత్రిత్వ శాఖ వర్గాలు నేడు నిరాకరించాయి.

ఆ విధంగా వెల్లడించకపోవడంవల్ల దాలా లాభాలువున్నాయని కూడా ఆవర్గాలు తెలియజేశాయి. ఆ విధమైన సంబంధాలు గల పెక్కు దేశాలు ఆ వివరాలు వెల్లడించవని కూడా ఆ వర్గాలు వివరించాయి.

పెండి ధర తగ్గుదల

బొంబాయి, సెప్టెంబరు 26-పౌండుతో రూపాయి సంబంధాలు రద్దుచేసినట్టు వార్త తెలియగానే నిన్న బొంబాయి బులియన్ మార్కెట్టులో పెండి ధరలు కిలోకి 14 రూపాయలు తగ్గాయి. స్టాండర్డ్ బంగారం ధర కూడా ఏడు రూపాయలు తగ్గింది.

నమదు గింజలు స్టాక్‌మార్కెట్, ప్రత్తి మార్కెట్‌లపై దీని ప్రభావంలేదు.

'లెవీధాన్యం సేకరణ ధర హెచ్చించాలి': కృష్ణా జిల్లా రైతు సమాఖ్య విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 26— వ్యవసాయ ఖర్చులు పెరిగిన దృష్ట్యా లెవీధాన్యం సేకరణ ధరను పెంచాలని కృష్ణా జిల్లా రైతు సమాఖ్య ప్రభుత్వాన్ని కోరింది.

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎన్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి శ్రీ పి. వెంకటేశ్వరరావు నిన్న ఇక్కడ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు ఆ మేరకు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణయ సంఘం సిఫారసు చేసిన ధరలు వ్యవసాయదారులకు గిట్టుబాటు కావని, అందువల్ల వాటిని పెంచాలని ఆ పత్రంలో కోరారు. ధరల నిర్ణయ సంఘం ముతక ధాన్యం ధర క్వింటాల్ 76 రూపాయలు సన్నరకం ధాన్యానికి 80 రూపాయలు సిఫారసు చేసింది.

ఆ విషయాన్ని సానుభూతితో పరిశీలిస్తామని శ్రీ జగ్ జీవన్‌రామ్ హామీ యిచ్చినట్లు సమాఖ్య చేసిన ప్రకటనలో తెలియజేశారు.

కాశ్మీర్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకరు ఎన్నిక రద్దు

శ్రీనగర్, సెప్టెంబరు 26— జమ్మూ-కాశ్మీర్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకరు శ్రీ బెలిరామ్ ఎన్నికను జమ్మూ-కాశ్మీర్ హైకోర్టు నిన్న రద్దుచేసింది.

శ్రీ బెలిరామ్ పోషిరా నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

శ్రీ కె.ఆర్.కె.మూర్తి మృతి

హైదరాబాద్, సెప్టెంబర్ 26— మాజీ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్, వాటర్ డివైసర్, హైదరాబాద్ రోటరీ క్లబ్ సభ్యుడు శ్రీ కె. ఆర్. కె. మూర్తి ఇటీవల మరణించారు.

జనవాక్యం

"ఎఫ్. సి. ఐ. కేంద్రాలను మూసివేయాలి"

ఫుడ్ కార్పొరేషన్‌వారు అమృతలూరు గూడవల్లి, కొల్లూరు, అప్పాపురం, మంత్రిపాలెం గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను పెట్టి ధాన్యాన్ని కొంటామని ఎకడనలు చేశారు.

ప్రభుత్వతవారి నాణ్యత ప్రమాణాలు చాల దాటుంగా వున్నాయి. 'రత్న' 'ఆర్.పి 4-14' రకాలను ఎది శాతం వరకు ముక్కిపోయిన గింజలు మొదలయి నవివుంటే క్వింటాల్‌కు రూ. 7.68 వరకు కోత పడుతుంది. 'దొంగసన్నాలు' మొదలయిన వాటికి అరుశాతం వరకు వుంటే క్వింటాల్‌కు నాలుగురూపాయలు కోత పడుతుంది.

ఫుడ్ కార్పొరేషన్‌వారు రాకముందు 'రత్న' మొదలయిన వాటిని మిల్లర్లు రు. 66 నుంచి రు. 69 వరకు 'దొంగ సన్నాలు' మొదలయిన వాటిని రు. 62 నుంచి రు. 65 వరకు కొనేవారు మిల్లర్లు ఈనాడు ఇంకా తక్కువ రేట్లకే అడుగుతున్నారు.

కార్పొరేషన్‌వారి పరిమితులకు రాని ధాన్యాన్ని బస్తా రు. 40 నుంచి 50 వరకు అడుగుతున్నారు. రైతుకు వేరే అమ్ముకొనే గత్యంతరంలేదు. ప్రభుత్వంవారి నిర్ణయం మూలిగే నక్కమీద తాటిపండు పడినట్లు వున్నది.

పరిస్థితి ఇంకా విషమించకముందే ఉన్నతాధికారులు రైతుశ్రేయస్సుదృష్టిలో పుంచుకొని కార్పొరేషన్‌వారి కేంద్రాలను మూసివేయవలసినదిగా కోరుతున్నాను.

కొడాలి రామయ్యచౌదరి,
రేపల్లె, గుంటూరుజిల్లా

గుడివాడ—విజయవాడ రైళ్ళు

గుడివాడ నుంచి విజయవాడవైపుకు రావడానికి రాత్రి 11 గంటల తర్వాత ఉదయం ఎనిమిది గంటల వరకు ప్యాసింజరు రైలులేదు. గుడివాడ, విజయవాడల మధ్య ఎక్కువగా గ్రామాలకు రైలు ప్రయాణ సాధనం. బస్సురూట్లు లేవు.

గుడివాడ నుంచి విజయవాడ వైపుకు 1967 లో నడిపినట్టుగా ఉదయం 5-30 గంటల ప్రాంతంలో నెం. 498 బండిని గుడివాడ నుంచి గుంటూరుకు నడిపితే, అది విజయవాడకు ఉదయం ఏడు గంటల ప్రాంతంలో చేరుతుంది. అలాగే విజయవాడనుంచి గుడివాడ వైపుకు తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో నెం. 501 బండిని గుడివాడ వరకు పొడిగిస్తే గుంటూరు—గుడివాడల మధ్య ప్రయాణీకులకు వీలు కలుగుతుంది.

ఈ విధంగా నడిపితే అదనంగా కొత్త రైళ్ళను వేయనవసరం లేకుండానే వందలాది ప్రయాణీకులు ప్రయాణించడానికి వీలుకలుగుతుంది.

పి. పూర్ణచంద్రరావు,
ఇందుపల్లి, కృష్ణాజిల్లా

మెట్రిక్ విద్యార్థుల సమస్యలు

మెట్రిక్యులేషన్ పరీక్షకోసం 1975-76 కు నిర్ణయించిన ఇంగ్లీషు నాన్‌డిటెయిల్స్‌లో షార్ట్ స్టోరీస్ పుస్తకం నేటి వరకు వెలుగు చూడకపోవడం విద్యార్థులను, ఉపాధ్యాయులను కలవరపడ్డ్తున్నది.

ప్రతి సంవత్సరం ప్రశ్నాపత్రాలను ఇచ్చే విధానంలో విపరీతమైన మార్పులు చేస్తున్నారు. జనరల్ లెక్కలు, సివిక్సు, కెమిస్ట్రీలో ఇటి మార్పులు జరుగుతున్నాయి.

మెట్రిక్ ఎగ్జామినేషన్ ఫీజులను రు. 50. టు 25 నుంచి నేటికి వంద రు. 38 వరకు పెంచారు.

మెట్రిక్ విషయంలో ప్రభుత్వం, యూనివర్శిటీ గత మూడేండ్లుగా నిస్తేజ్య భావాన్ని ప్రదర్శిస్తున్నట్టు కన్పిస్తున్నది.

వయస్సు నిర్ధేశించే ఎదిలో ఈమూడు సంవత్సరాలలో పెక్కుమార్పులకు గురిచేశారు. ఏ పరీక్షకు ఎ విధంగా సర్టిఫికెట్టు ఈ విషయంలో అప్లికేషన్‌లో పంపవలెనో ఎంతో అనుభవం వున్న ఉపాధ్యాయులకే అర్థం కావడంలేదు.

పరీక్షల వేళలో కూడా మార్పులు సమంజసం కాదు.

విద్యావేత్తలు, ప్రభుత్వం, యూనివర్శిటీ వారు మెట్రిక్యులేషన్‌లో ఇట్టి మరిపెక్కు విషయాలను శ్రద్ధగా పరిశీలించి విద్యార్థులకు న్యాయం చేకూరుస్తారని ఆశిస్తున్నాను.

ఆర్ వెంకటేశ్వర్లు
నిమ్రోలు, గుంటూరు జిల్లా

విజయవాడ విశేషాలు

ఇళ్ళస్థలాల రిజిస్ట్రేషన్‌లు

ప్రభుత్వం ఇటీవల చేసిన మార్పు ఫలితంగా ఇళ్ళ స్థలాల రిజిస్ట్రేషన్ బాగా తగ్గిపోయింది. స్థలం కొన్నవాడు తెలియచేసుకొన్న ధరపుబట్టికాక, ప్రభుత్వం ఆ స్థలానికి న్యాయసమ్మతంగా ఎంత ధర పుంటుందో అంచనావేసి అంతకుముందే నిర్ణయించిన ధర ప్రకారం విలువ వేస్తుంది. ఆ విలువ ప్రకారం రిజిస్ట్రేషన్ సమయంలో స్టాంపు డ్యూటీ చెల్లింపవలసి వుంటుంది. ఆస్థల క్రయ విక్రయాలలో తక్కువ విలువ చూపడం ద్వారా స్టాంపుడ్యూటీ ఎగవేసే అవకాశాన్ని నివారించి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుటనేందుకు, న్యాయంగా రావలసిన మొత్తాన్ని రాబట్టుటనేందుకు ఈ చర్యను గైకొన్నారు.

అయితే పెక్కు సందర్భాలలో పెక్కు ప్రాంతాలకు సంబంధించి, అసలు వాస్తవంగా వున్న అసలు విలువకు, అధికారులు అంచనావేసిన విలువకు పొంతన వుండడంలేదనే ఫిర్యాదులు వినవస్తున్నాయి. కొన్ని సందర్భాలలో అసలు అమ్మకం జరిపిన అసలు విలువకు, అధికారులు నిర్ణయించిన విలువ దాదాపు రెట్టింపు పుంటుందన్న ఫిర్యాదులు కూడా కొందరు చేస్తున్నారు. ఇందువల్లనే పలువురు స్థలాలు, ఇళ్ళు విక్రయంపై అగ్రిమెంట్లు జరిగి కూడా రిజిస్టర్ చేయించుకోవడానికి (ముందు ముందు ఏదైనా వెసులుబాటు ఘస్తుందేమోననే ఆశతో) తటపటాయిస్తున్నట్టు కనిపిస్తున్నది. ఈ కారణంగానే రిజిస్ట్రేషన్‌ల సంఖ్య తగ్గింది.

ఇందుకు ఉదాహరణగా, గాంధీనగరం సాధారణంగా నివాసప్రాంతాలుగా పరిగణింపబడే ప్రాంతాలలో చదరపు గజం 700 రూపాయలుగా అధికారులు నిర్ణయించారని, లోతట్టు ప్రాంతాల మాట అటుంచి, ప్రధాన రహదారులమీద కూడా అంత రేటు వుండదని వీరు వాదిస్తున్నారు. అదేవిధంగా బిసెంటు రోడ్డుమీద స్థలం చదరపు గజం రెండు వేల రూపాయలుగాను, ఏలూరు రోడ్డుమీద చదరపు గజం 1500 రూపాయలుగాను (ఆయా ప్రాంతాల ప్రాముఖ్యాన్నిబట్టి) నిర్ణయించారని వీరు ఉదహరిస్తారు.

కాని అధికారులు ఈ వాదాన్ని నిరాకరించారు. అసలు విలువకు, అధికారులు నిర్ణయించిన విలువకు తేడా వుంటున్నదన్న వాదాన్ని వారు అంగీకరించలేదు. పెక్కు సందర్భాలలో రెండూ ఒకటేనని వారు పేర్కొన్నారు. ఒక పేట మొత్తంగాకాక, ప్రతి స్థలం లేదా భవనం, అది వున్న ప్రాంతం ప్రాముఖ్యాన్నిబట్టి నిర్ణయిస్తామని వారు తెలిపారు. ఒకవేళ రెంటికి మధ్య తేడా వున్నప్పటికీ, రిజిస్ట్రేషన్ వాయిదా చేసి, కలెక్టరు తుదినిర్ణయానికి నివేదించడం జరుగుతున్నదని, రిజిస్ట్రేషన్ అపే సమస్యలేదని అధికారులు అన్నారు.

రిజిస్ట్రేషన్‌లు తగ్గినవని వారు అంగీకరించారు. కొత్త చట్టం వచ్చినపుడు ఇటువంటి మాంద్యం మామూలేనని కూడా వారు వ్యాఖ్యానించారు.

ఏమైనా విజయితీగా విలువను చూపేవారు కూడా ఈ కొత్త పద్ధతిలో ఇబ్బందులు పడుతున్నారన్న ఫిర్యాదు పరిశీలించదగిందే!

—ఐ. వి. ఆర్.

అల్లరిమూకల అదుపుకు త్వరలో రబ్బరుబుల్లెట్ల వాడకం

న్యూఢిల్లీ

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

చిల్కావద్ద 600 మంది బాలురకు మెస్ హౌస్ మరియు డైనింగ్ హాలులో డైనింగ్ వింగ్, సింగిల్ ఎకామిడేషన్ ఏర్పరచుటకు అర్హులైన కంట్రాక్టర్లనుండి దరఖాస్తులు తి. 6-10-75 వరకు చీఫ్ ఇంజనీర్, డైరెక్టర్, 9 బి యస్.ఆర్.డి. ఏరియా విశాఖపట్నం-3 వారిచే కోరబడుచున్నవి. ఎస్టిమేటు మొత్తం రు. 45లక్షలు. వివరములకు 24-9-75 ఇండియన్ ట్రేడ్ జర్నల్‌ను చూడండి.

davp 683 (644)/75

శ్రీ గోపాల కృష్ణా
జ్యూట్ మిల్స్ లిమిటెడ్
[రిజిస్టర్డు ఆఫీసు] బొబ్బిలి

నోటీసు

కంపెనీ చట్టము 1956 సెక్షను 640-బి అనుసరించి సవరు అప్టు సెక్షనులో 269, 310, 311, 314 మరియు ఇతర నియమముల ప్రకారం కంపెనీ డైరెక్టరు వారికి ఈ క్రింది విషయముల లో కేంద్ర ప్రభుత్వము నారి ఆమోదం పొందుటకు అప్లికేషన్లు దాఖలు చేయుటకు ఉద్దేశింపబడినదని ఇందుమూలముగా తెలియజేయుటమైనది.

1. శ్రీ చెలికాని వెంకట నీలాచలం స్వామిగారిని కంపెనీయొక్క మేనేజింగ్ డైరెక్టరుగా 1-5-75 వ తేదీ నుంచి. తి. 22-9-75న కంపెనీ యొక్క ఎక్స్ట్రా ఆర్డినరీ సర్వసభ్య సమావేశములో ఆమోదింపబడిన షరతులు, నియమముల ప్రకారము 5 సంవత్సరముల వరకు నియమించుట

సెప్టెంబరు 24. డైరెక్టర్లబోర్డుతరపున
1975 సెప్టెంబరు సి. అచ్యుతరావు
ఆఫీసు, బొబ్బిలి. డైరెక్టరు.

వర్గీకృత ప్రకటనలు

పోయినవి

సెప్టెంబరు 24 రాత్రి హైదరాబాద్-శ్రీకాకుళం బస్‌లో ఏలూరు దగ్గరగా విజయవాడ బస్‌స్టాండులో గం. 30 ప్రాంతంలో బస్‌నుండి నా [illegible] కేసు అపహరింపబడినవి. ఇందులో [illegible] నగదు మాత్రమేకాక అతి [illegible] పర్టిఫికెట్లు, కాగితములు కలవు. దీనిని పర్టిఫికెట్లనైనా దొరికినవారు [illegible] అడ్రసుకు చేర్చినయెడల తగిన బహుమతి ఇవ్వబడును.

డా॥ పి. వి. సుబ్బారావు,
C/o కలగర రామమోహనరావు
న్యూస్ ఏజెంటు & కంట్రాక్టరు
ఫోన్ : 919
రామచంద్రరావుపేట, ఏలూరు-2.

కొటేషన్లు

విశ్వనాథరావుపేట గ్రామ పంచాయతీ
(నెల్లూరు జిల్లా)

నెల్లూరుజిల్లా కావలి డ్రాలు విశ్వనాథరావుపేట గ్రామ పంచాయతీ పరిధిలో గల చెరువులోని గల చెర చెదారములను ప్రతి నెలా (ఎనిమిది రోజులు) తొలగించి పంచాయతీ బారంతోలునకు చేర్చుటకు డ్రయివరతో కలుపుకొని రెండెద్దుల బండి ఒకటి, ఇద్దరు రోజువారీ కూలీలను నష్టాయి చేయుటకు అర్హులగువారి నుండి సీల్డు కొటేషన్లు కోరబడుచున్నవి. తేదీ 30-9-75 సాయంకాలం 4-00 గంటలకు కొటేషన్లు చేయబడు ఆఖరి గడువు.

కొటేషన్లలో రోజువారీ కూలి 18 రోజు కూలి రేటు అదే విధముగా రెండెద్దుల బండి 18 అద్దె మరియు డ్రయివర్ కూలీలో కలుపుకొని రోజు కూలి పిడి పిడిగా వ్రాయవలెను.

కంట్రాక్టు కాలపరిమితి తేదీ 1-10-75 నుండి 30-9-77 తేదీ వరకు.

(సం) ఆర్. వీరయ్య,
తే 17-9-75 డి. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు నోటీసు

అయిదుగు పంచాయతీ కార్యాలయము

బంగారుపాళెం పంచాయతీ సమితిలోని అయిదుగు పంచాయతీలో అయిదుగు-పాకాల రోడ్డులో డైవర్షన్ పోవు గోపంపల్లి రోడ్డు రిపేరుకు సీల్డు టెండర్లు కోరబడినవి. ఎస్టిమేటు రూ. 5000/- టెండరు 28-9-75 అదివారం సాయంత్రం 3-00 గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయములో కంట్రాక్టర్ల నుండి పంచాయతీ సర్పంచ్ చేగాని లేక వారిచే అధికారం పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు తీసుకోబడును. ఆదేరోజున వచ్చిన కంట్రాక్టర్ల ఎదుట 3-30 గంటలకు టెండరు దరఖాస్తు సీల్డు తీయబడును. ఎస్టిమేటు విలువపై నూటికి రూ. 5/-లు విడిగా ధరావత్తు వెల్లించి మాత్రమే టెండరు దరఖాస్తు చేయవలెను.

చివరన సంతకందారు ఏ టెండరు నైనా లేదా అన్ని టెండర్లను ఏ కారణము తెలుపకుండ తిరస్కరించు అధికారము కలిగియున్నారు.

(సం) ఏ. రామచంద్రారెడ్డి,
సర్పంచ్.
20-9-75 అయిదుగు గ్రామ పంచాయతీ

ఇరాన్‌లో ఫెర్రో ఎల్లాయ్ ఫ్యాక్టరీ: గరివిడి సంస్థ సంప్రతింపులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 26—ఇరాన్ ప్రభుత్వ సహకారంతో ఇరాన్‌లో ఫెర్రో ఎల్లాయ్ ఫ్యాక్టరీని నెలకొల్పే విషయంపై గరివిడిలోని ఫెర్రో ఎల్లాయ్ కార్పొరేషన్ ఇరాన్ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నది. ఇరాన్‌లో ఫెర్రో ఎల్లాయ్ కేంద్రం ఏర్పాటుకోసం ఆ దేశ ప్రభుత్వం అంతర్జాతీయంగా టెండరు పిలిచింది. వాటిలో గరివిడిలోని కార్పొరేషన్ టెండర్ ఆమోదం పొందవచ్చు.

గరివిడి ఫ్యాక్టరీ ప్రచురించే "న్యూస్‌బులెటిన్"లో ఈ వివరాలు తెలిపారు. కార్పొరేషన్ వ్యవస్థాపకుడు పద్మభూషణ్ ప్రసాద్ జీ 65వ జన్మదినోత్సవం, పాండర్స్ డే సందర్భంగా ఈ బులెటిన్ ప్రచురించారు.

జిల్లా కలెక్టరు శ్రీ కె. జయధారరెడ్డి ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, ఉత్పత్తి అధికం చేయవలసిన ఆవశ్యకతను వివరించారు.

ఫ్యాక్టరీలో పారిశ్రామిక సంబంధాలు సంతృప్తికరంగా వున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీకి అవసరమైన ముడిసరుకు సమృద్ధిగా లభిస్తున్నదని, వచ్చే సంవత్సరం ఎట్టి కొరత వుండదని అన్నారు.

కార్పొరేషన్‌కు, విద్యుచ్ఛక్తి బోర్డుకు మధ్య విభేదాలు పరిష్కారం అయినందున విద్యుచ్ఛక్తి సమస్య కూడా వుండదన్నారు.

ప్రస్తుతం కార్పొరేషన్‌లోని అయిదు వర్క్‌షాప్‌లు పూర్తిగా పనిచేస్తున్నాయి.

కార్పొరేషన్ ఉద్యోగులందరికి నెల రోజుల వేతనం ఎక్స్‌గ్రేషియా బోనస్‌గా ఇస్తున్నట్టు కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఉమాశంకర్ అగర్వాల్ ప్రకటించారు.

తనకు జరిగిన సన్మానానికి శ్రీ ప్రసాద్ జీ సమాధానం చెబుతూ, తమ సంస్థ దినదినాభివృద్ధి నొందగలదని, తద్వారా కార్మికులు కూడా అభ్యుదయం సాధించగలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

జగళక్తి నౌకకు మరమ్మతులు

ఫుడ్ కార్పొరేషన్ కోసం కలకత్తాకు 24 వేల టన్నుల గోధుమ తీసుకువెళ్ళవలసిన జగళక్తి నౌక నుంచిసరకు బయటకు తీసివేస్తున్నారు.

ఈ నౌకనుంచి గోధుమలు "ఎం.వి. సముద్రసాహి" నౌకలోనికి మార్చుతున్నారు.

కొలంబో, సెప్టెంబరు 26—శ్రీలంకలో అధికార పక్షమైన సెంట్రిస్ట్ ప్రగతి పార్టీ, మాస్కో అనుకూల పక్షమైన సింహళ కమ్యూనిస్టుపార్టీ ఇక మీద ఏక కూటమిగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నాయి.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ కేంద్ర మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌ను మొన్న ఢిల్లీలో కలుసుకున్నప్పటి ఫొటో

కొత్త ఆర్థిక కార్యక్రమం విజయానికి సంయుక్త కృషి

అన్ని పార్టీలకు శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

రాజపాలయం, సెప్టెంబరు 26 — అధ్యక్షుడు శ్రీ వి. సి. భగవతి అధ్యక్షత కొత్త ఆర్థిక కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి విభేదాలను విస్మరించి సంయుక్తంగా కృషి చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నిన్న అన్ని రాజకీయ పక్షాలను కోరారు.

ఆర్థిక కార్యక్రమాన్ని త్వరగా అమలు జరిపితే, దాని ఫలితాలు సామాన్యునికి త్వరగా అందుతాయని, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు ఇక్కడ ఏర్పడిన గ్రామీణ కార్మిక సమాఖ్యను ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ రెడ్డి చెప్పారు.

ఈ ఉత్సవ సభకు ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షుడు శ్రీ ఎం. భక్తవత్సలం, టి. ఎన్. సి. సి. ప్రెసిడెంట్ శ్రీ కె. ఎస్. రామస్వామి, ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీమతి మరకతం చంద్రశేఖర్ అ సభలో ప్రసంగించనవారిలో వున్నారు.

నదీజలాల వివాదం సమస్య

అంతర్రాష్ట్ర నదీజలాల వివాదానికి సంబంధించిన విషయాలు నిపుణుల స్థాయిలోను, రాజకీయ స్థాయిలోను పరిశీలించవలసి వున్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

వాటిలో కొన్ని క్లిష్టమైనవి ఎదుట వున్నాయని, అందువల్ల అక్కడికక్కడ నిర్ణయాలు చేయడం న్యాయం కాదని ఆయన అన్నారు.

జాతి ప్రయోజనాల దృష్ట్యా ఆ వివాదాలను సాధ్యమైనంత తొందరలో పరిష్కరించాలన్న దానికి ఆయన అంగీకరించారు.

అవిశ్రాంతం వ్యాధికి ఆనకట్టలు కారణం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26—రాయలసీమ ఆంధ్రప్రదేశ్ కనిపించి, ఇప్పుడు తమిళనాడు, కర్ణాటకలో వున్న అవిశ్రాంతం కలిగించే ఒక కొత్త వ్యాధికి కారణం ఆనకట్టలు, రిజర్వాయిర్లు కారణం అని ఆరోగ్య శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ఈ వ్యాధి పేరు "నెమ జ్వరం." ఈ వ్యాధి వచ్చిన వ్యక్తి కాళ్ళు వంకర్లు పోతాయి—ఇది ప్రధానంగా పురుషులకు వస్తుంది.

దక్షిణభారతంలో భూగర్భజలంలో ఫ్లోరైడ్ అధికశాతంలో వున్న కొన్ని ప్రదేశాలలో ఆనకట్టలను నిర్మించక పూర్వం భారతదేశంలో ఎన్నడూ ఈ వ్యాధి లేదు.

దాదాపు ఇరవై సంవత్సరాలక్రితం నిర్మించిన నాగార్జునసాగర్ ఆనకట్ట పట్టా 80 కిలోమీటర్ల దూరంలో నివసిస్తున్న ప్రతి పందుమందిలో 17 మంది వ్యక్తులలో ఈ వ్యాధి కనిపిస్తున్నది.

నల్గొండ, ప్రకాశం జిల్లాలలోని 110 గ్రామాలలో హైదరాబాద్‌లోని (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్) వాస్తవికాధార సంస్థ జరిపిన పరీక్షలలో మొదటిసారిగా ఈ వ్యాధి దేశంలోకి వచ్చింది.

మదురై జిల్లాకు ఆంధ్రప్రదేశ్ నుంచి బియ్యం

మదురై, సెప్టెంబరు 26— ఆంధ్రప్రదేశ్ నుండి కొనుగోలుచేసిన "సరుకు నాణ్యమైన" బియ్యంలో రెండు వందల 1900 బస్తాల వారీ రోజులలోగా ఇక్కడకు చేరగలదని మదురై జిల్లాకలెక్టరు మొన్న చెప్పారు.

మదురై జిల్లా ఆంధ్రప్రదేశ్ నుంచి 40 వేల బస్తాల బియ్యం కొనుగోలు చేసినట్టు లయన చెప్పారు.

బాపిరాజు విద్యా సంస్థలకు స్పెషల్ ఆఫీసర్ నియామకం

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 26—పశ్చిమ గోదావరి జిల్లాలోని చింతలపాటి బాపిరాజు ధర్మసంస్థ యాజమాన్యంకిందవున్న విద్యా సంస్థల నిర్వహణదుగాను విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్, హోదాకు సమానమైన హోదా కల్గిన ఒక స్పెషల్ ఆఫీసర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిందని శాసనమండలి సభ్యుడు శ్రీ వి. పి. రాఘవాచారి జారీచేసిన ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలుస్తున్నది.

ఈ కింది విషయాలపై ఆరు నెలలోగా ఈ స్పెషల్ ఆఫీసర్ ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించవలసి వుంటుందని శ్రీ రాఘవాచారి ఆ ప్రకటనలో తెలియచేశారు.

ధర్మసంస్థకు చెందిన విద్యాసంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలా లేక వాటికి సంబంధించిన జిల్లా పరిషత్ లేదా స్థానిక సంస్థలను స్వాధీనం చేయాలాలేక వాటిని ఇప్పుడు వున్న యాజమాన్యం కిందనే వుంచాలా అన్ని విషయాలపై ఆయన నివేదిక సమర్పిస్తారు.

ఈ నిర్ణయం గైకొన్నందుకు ధర్మసంస్థకు చెందిన విద్యాసంస్థల టీచర్లు, శాసనమండలిలో ఉపాధ్యాయ ప్రతినిధులు అందరి తరఫున శ్రీ రాఘవాచారి ముఖ్యమంత్రికి, విద్యాసంస్థకి కృతజ్ఞతలు తెలిపారు.

గ్లాక్సోస్-డి మీకు తక్షణ శక్తిని ఇస్తుంది!

అలసి తడబాటు పడుచుంటై కృషిని కేంద్రీకరించేందుకు కావలసిన కొత్త శక్తి కలిగి ఉండేలా పిల్లలకు నిమిషాల్లో కాదాదన్ని సమకూరుస్తుంది గ్లాక్సోస్-డి. దురికరమైన గ్లూకోస్-రిని పళ్ళరసంలో లేదా దానంతట దానినే తీసుకోవచ్చు. నిమిషాల్లో మీకు కలిగి శక్తిని సమకూరుస్తుంది.



శరీరాన్ని నిముషాల్లో శక్తివంతం చేస్తుంది

గ్లాక్సోస్-డి®

dCP/GL/31/Tel

UPSC Advt. No. 39

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS

1. One Dy Educational Adviser (Gen), Education & S.W. Min. (Post pmt. apptt on temp basis) (Resvd for SC). Pay: Rs. 1500-60-1800-100-2000 (Revised). Age: Not exceeding 50 yrs. EQ: II Cl Master's deg of recog univ. 10 yrs exp of teaching & educational admn.
Posts at S. Nos. 2 to 5 in Official Language (Legislative) Comm, Law Min. (Posts temp likely to continue indef).
2. One Asstt Draftsman (Telugu). Pay: Rs. 1200-50-1600 (Revised). Age: Not exceeding 45 yrs. EQ: (i) Shd have 7 yrs exp as a member of a State Judicial Service, or 7 yrs exp in a superior post in the legal deptt of a State, or 7 yrs exp in legal affairs or of statutory drafting or translation of statutes, rules & regulations in the Central Govt, or 7 yrs exp as a qualified legal practitioner or as a teacher of law. (ii) Adequate proficiency in Telugu.
3. One Asstt Draftsman (Bengali). Pay: Rs. 1200-50-1600 (Revised). Age: Not exceeding 45 yrs. EQ: (i) Same as (i) in item 2 above. (ii) Adequate proficiency in Bengali.
4. One Asstt Draftsman (Marathi) (Resvd for SC, failing for ST & failing both unresvd). Pay: Rs. 1200-50-1600 (Revised). Age: Not exceeding 45 yrs. EQ: (i) Same as (i) in item 2 above. (ii) Adequate proficiency in Marathi.
5. One Asstt Draftsman (Tamil) (Resvd for ST, failing for SC & failing both unresvd). Pay: Rs. 1200-50-1600 (Revised). Age: Not exceeding 45 yrs. EQ: (i) Same as (i) in item 2 above. (ii) Adequate proficiency in Tamil.
6. One Offcr-in-Charge, Tech Trg Centre, Supply & Rehab Min. (Post temp likely to continue indef). Pay: Rs. 1100-50-1600 (Revised). Age: Not exceeding 45 yrs. EQ: Deg in Mech, Elect or Automobile Engg. 5 yrs exp in supervisory capacity in a workshop engaged in repairs/overhaul of heavy vehicles or in productions.
7. One Principal, Govt College, Port Blair, Andaman & Nicobar Admn. (Post pmt) (Resvd for SC, failing for ST & failing both unresvd). Pay: Rs. 1100-50-1600 (Revised). Age: Not exceeding 45 yrs. EQ: II Cl Master's deg of recog Univ. 10 yrs exp of teaching in college affiliated to recog Univ. (Relaxable to 5 yrs in case of persons possessing a Doct deg).
8. One Psychiatrist (Hospital for Mental Diseases, Shahdara, Delhi), Health & F.P. Min. (Post temp likely to continue indef) (Resvd for ST, failing for SC). Pay: Rs. 1100-50-1500-EB-60-1800 plus NPA at the following rates: 1 to 3 stages-Rs. 300; 4 to 6 stages-Rs. 350; 7 to 9 stages-Rs. 400; 10 to 12 stages-Rs. 450 & 13 to 14 stages-Rs. 500 p.m. Age: Not exceeding 50 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post-grad quals in Psychiatry e.g. M.D. with Psychiatry, M.R.C.P. with Psychiatry, D.P.M. or eqv. (iii) 3 yrs work in respon position connected with the speciality.
9. One Associate Professor in Civil Engg, Pb Engg College, Chandigarh Admn. (Post temp likely to continue indef & be retained on pmt basis). Pay: Rs. 800-50-1300/50-1600. Age: Not exceeding 40 yrs. EQ: (i) Doct in Civil Engg. (ii) 3 yrs teaching exp of deg classes. OR (i) Master's deg in Civil Engg. (ii) 5 yrs teaching, res, pract or design exp incl 3 yrs teaching exp of deg classes.
10. Seven (Incl 2 Anticipated) Jr Mining Geologists, Steel & Mines Min. (Posts temp likely to continue indef) (Of the 7 posts, 5 firm & 2 anticipated, 1 firm post exclusively resvd for SC & 1 firm post resvd for SC, failing for ST & failing both unresvd. 1 firm & 1 anticipated posts exclusively resvd for ST). Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300 (Revised). Age: Not exceeding 35 yrs. EQ: (i) Dip of the Indian School of Mines & Applied Geology, Dhanbad, or Master's deg in Geology or Applied Geology. (ii) Trg in different aspects of prospecting for minerals & utilisation of minerals. (iii) 3 yrs exp in detailed prospecting & proving of minerals specially lead, zinc, copper, coal, iron & sulphur.
11. Three SSOs-II, Def Electronics Res Lab, Hyderabad, Def Min. (Posts temp likely to continue indef). Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: Prof below 30 yrs. EQ: (i) II Cl Bachelor's deg in Telecom Engg or M.Sc (Physics) with Electronics as a special subject. (ii) 2 yrs exp in the field of: For 1st & 2nd posts—Digital techniques as applied to Radar & Communication Systems. For 3rd post—Microwave antenna design & dev for Radar Systems.
12. One J.S.O., Central Forensic Sc Lab, New Delhi (Post pmt). Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Not exceeding 30 yrs. EQ: M.Sc or its eqv deg in Botany, Zoology, Anthropology or Biochemistry. 3 yrs analytical & res exp in Zoology, Botany, Anthropology or Biochemistry.
13. Two J.S.Os, Def Electronics Res Lab, Hyderabad, Def Min. (Posts temp likely to continue indef). Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Pref below 30 yrs. EQ: II Cl Bachelor's deg in Telecom Engg.
14. One Extra Asstt Dir, Ganga Basin Wing, Agri & Irrig Min. (Post pmt, apptt on temp basis) (Resvd for SC, failing for ST & failing both unresvd). Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Not exceeding 30 yrs. EQ: Deg in Civil Engg. 2 yrs exp of irrigation or allied works.
15. One Asstt Statistical Offcr, Bureau of Statistics & Evaluation, Govt of Pondicherry (Post temp likely to continue indef & resvd for SC). Pay: Rs. 300-25-600, likely to be revised to Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Not exceeding 35 yrs. EQ: (i) Master's deg in Statistics or Maths/Economics/Commerce (with Statistics) or deg with Maths/Statistics as a subject & 2 yrs post-grad trg in Statistics at recog instn. (ii) 2 yrs exp of statistical work involving collection, compilation & interpretation of statistical data.
16. Two Asstt Hydrogeologists, Central Ground Water Board (Posts temp likely to continue indef) (Resvd for SC). Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Not exceeding 40 yrs. EQ: Master's deg in Geology or Applied Geology or Dip in Geology or Applied Geology from the Indian School of Mines & Applied Geology, Dhanbad, or eqv.
17. Three Pathologists, Municipal Corpn of Delhi (2 posts pmt & 1 temp) (1 pmt post resvd for SC). Pay: Rs. 600-40-1000-EB-50-1300 plus NPA @ 50% of pay subject to maximum of Rs. 600 p.m. Age: Not exceeding 45 yrs. Relaxable for Govt servants & Municipal employees. EQ: (i) A recog medical qual. (ii) Post-grad quals in Pathology e.g. M.D. (Path.), M.D. (Path. & Bact.), M.Sc. (Path.), M.Sc. (Path. & Bact.), Ph.D. (Path. & Bact.), D.Sc. (Path. & Bact.), D.C.P., D.P.B., D. (Bact.) or eqv. (iii) 3 yrs work in respon position connected with the speciality in case of post-grad deg holders & 5 yrs work in respon position connected with the speciality in case of dip holders.
18. Three Sr Anaesthetists, Municipal Corpn of Delhi (1 post pmt & resvd for SC) (2 posts temp likely to be renewed on yr to yr basis). Pay: Rs. 600-40-1000-EB-50-1300 plus NPA @ 50% of pay subject to maximum of Rs. 600 p.m. Age: Not exceeding 45 yrs. Relaxable for Govt servants & Municipal employees. EQ: (i) A recog medical qual. (ii) Post-grad quals e.g., F.F.A.R.C.S., M.D./M.S. with Anaesthesiology as special subject, D.A. (R.C.P. & S.), D.A. or eqv. (iii) 3 yrs work in respon position connected with the speciality for post-grad deg holders or 5 yrs work in respon position connected with the speciality for post-grad dip holders.
19. Four Sr Gynaecologists (Incl 1 Gynaecologist-cum-Medical Supdt, Girdhari Lal Maternity Hospital), Municipal Corpn of Delhi (Posts pmt, 1 post of Gynaecologist to be filled on temp basis) (1 post each resvd for SC & ST). Pay: Rs. 600-40-1000-EB-50-1300 (Pre-revised) plus NPA @ 50% of pay subject to maximum of Rs. 600 p.m. Age: Not exceeding 45 yrs. Relaxable for Govt servants & Municipal employees. EQ: (i) A recog medical qual. (ii) Post-grad quals in Gynaecology like M.D., M.D., M.R.C.O.G., F.R.C.S. or M.S. (Gynaecology), D.G.O., D.R.C.O.G. or eqv. (iii) 3 yrs work in respon position connected with the speciality in the case of post-grad deg holders & 5 yrs work in respon position connected with the speciality in the case of post-grad dip holders.
20. One Photographic Offcr, Dte of Public Relations, Def Min. (Post pmt, apptt on temp basis). Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Not exceeding 35 yrs. EQ: Metric or eqv. 3 yrs exp in various branches of Photography incl exp in press photography in a news or publicity orgn of standing, with good theoretical & pract knowledge of dark room work.
21. Two Lecturers, Nehru Homoeopathic Medical College & Hospital, Delhi Admn. (Posts temp likely to continue) (1 post resvd for SC, failing for ST & failing both unresvd) (Other post resvd for ST, failing for SC & failing both unresvd). Pay: Rs. 400-400-450-30-600-35-670-EB-35-950 (Pre-revised). Age: Not exceeding 35 yrs. EQ: Deg in Homoeopathy or 4 yrs Dip in Homoeopathy from recog Homoeopathic Faculty or Board or eqv. 5 yrs standing in the profession out of which 3 yrs shd be teaching exp as a Demonstrator/Asstt Lecturer.
22. One Sr Instructor, Def Instt of Fire Res, New Delhi, Def Min. (Post temp likely to continue indef). Pay: Rs. 650-30-740-35-880-EB-40-960. Age: Not exceeding 35 yrs. EQ: Graduateship or Associateship of the Instn of Fire Engrs, London or eqv tech quals. 5 yrs exp in respon capacity in Defence/Civil Fire Brigade.
23. Two Sr Tech Asstts, Dte of Adult Education, Education & S.W. Min. (Posts pmt, apptt on temp basis) (1 post resvd for SC). Pay: Rs. 550-25-750-EB-30-900. Age: Not exceeding 30 yrs. EQ: II Cl Master's deg. 3 yrs exp in collection, tabulation, analysis & interpretation of res data.
24. One Asstt Programmer, Dte Genl of Supplies & Disposal, New Delhi (Post temp, likely to be retained on pmt basis) (Resvd for ST, failing for SC & failing both unresvd). Pay: Rs. 325-15-475-EB-20-575, likely to be revised to Rs. 550-25-750-EB-30-900. Age: Not exceeding 30 yrs. EQ: (i) Master's deg in Statistics or Maths/Economics/Commerce (with Statistics), Or Deg with Maths or Statistics or Economics as a subject plus recog Dip obtained after 2 yrs post-grad trg in Statistics. (ii) 2 yrs exp of statistical work involving collection, compilation & interpretation of statistical data or 1 yr exp in electronic data processing. (iii) Trg in Computer Programming on Electronic Computer pref H-400.
25. One Lady Hand of Deptt (Interior Decoration), Women's Polytechnic, Delhi Admn. (Post pmt, apptt on temp basis). Pay: Rs. 1100-50-1600 (Revised). Age: Not exceeding 40 yrs. EQ: Deg in Commrcl Art with specialisation in Interior Decoration & Display. 3 yrs professional exp in Interior Decoration & Display.
Posts at S. Nos. 26 to 28 in the Tribhuvan Univ, Kathmandu, Nepal, External Affairs Min. (Posts temp & expected to last for 2 yrs).
26. One Professor in Economics. Pay: Rs. 1000-50-1500 (Proposal to revise the pay scale in accordance with Univ Grants Commn recommendation is under consideration of Govt). Age: Not exceeding 50 yrs. EQ: (i) II Cl Master's deg in Economics. (ii) Doct in Economics with specialisation in Public Finance, Micro & Macro Economics. (iii) 10 yrs teaching exp, of which 3 yrs in teaching post-grad classes.
27. One Lecturer in Geology. Pay: Rs. 400-30-640 (Proposal to revise the pay scale in accordance with Univ Grants Commn recommendation is under consideration of Govt). Age: Not exceeding 45 yrs. EQ: (i) II Cl Master's deg in Geology. (ii) Doct in Geology with specialisation in Himalayan Geology with Paleontology. (iii) 5 yrs teaching exp, of which 2 yrs in teaching post-grad classes.
28. One Reader in Zoology. Pay: Rs. 700-40-1100 (Proposal to revise the pay scale in accordance with Univ Grants Commn recommendation is under consideration of Govt). Age: Not exceeding 60 yrs. EQ: (i) II Cl Master's deg in Zoology. (ii) Doct in Zoology with specialisation in Entomology. (iii) 10 yrs teaching exp, of which 3 yrs in teaching post-grad classes.

I. Two Asstts (Legal), Law Min. (Posts temp likely to continue indef) (Resvd for ST, failing for SC & failing both unresvd). Reference Item 24 of Commission's Advt No. 35 published on 30.8.75. Pay: Rs. 425-15-500-EB-15-560-20-700-EB-25-800 (Revised). Age: Not exceeding 30 yrs on 29.9.75. EQ: (i) Deg in Law. (ii) Shd have 3 yrs exp of legal work in the legal deptt of a State. Or Shd be a Central Govt servant who has had 4 yrs exp in Legal Affairs. Or Shd be a qualified Legal Practitioner. It is notified for general information that the number of posts has since been increased from 2 to 3. The addl post exclusively resvd for SC. Age not exceeding 30 yrs on 27.10.75. Other conditions remain unchanged. Closing date for receipt of applications extended to 27.10.75 (10.11.75 for applicants from abroad and for those in the Andaman & Nicobar Islands & Lakshadweep). Those who have already applied need not apply again.

II. J.S.Os, Central Instt of Indian Languages, Mysore. Reference Items 4 to 7 of Commission's Advt No. 36 published on 6.9.75. It is notified for general information that the nomenclature of the posts may be read as "J.R.Os" and not "J.S.Os"

CLOSING DATE FOR RECEIPT OF APPLICATIONS IN UPSC OFFICE : 27.10.75 (10.11.75 for candidates abroad, Andaman & Nicobar Islands & Lakshadweep).

- The above gives abridged information of posts, etc. For details and application forms, write Secretary, Union Public Service Commission, New Delhi-110011, with unstamped self-addressed envelope (23×10 cm) giving name of post, item & Advt No. No notice will be taken of Postal Orders enclosed with requests for application forms.
- Age on 27.10.75 (age concession for displaced persons, SC, ST & Govt servants unless stated otherwise).
- Qualifications relaxable at Commission's discretion.
- Higher initial pay may be given according to qualifications.
- Fee in Indian Postal Order for Rs. 8 (Rs. 2 for SC & ST) to be enclosed with application duly filled in. Candidates abroad pay fee to Indian Embassy.

ABBREVIATIONS : SC—Scheduled Castes; ST—Scheduled Tribes; Resvd—Reserved; EQ—Essential Qualifications

ENGINEERING SERVICE, INDIAN ECONOMIC SERVICE, EXAMINATION, 1976

TO BE HELD FROM 20TH JANUARY, 1976

Notified on : 9th August, 1975.
Closing date : 8th October, 1975 (20th October, 1975 for candidates abroad).

davp 660 (27)/75

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము: పి. డబ్ల్యు. డి. భవన-రహదార్ల శాఖ

చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు లమ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై సూపరింటెండింగ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి. భవన-రహదార్ల శాఖ, కాకినాడ వారిచే నీటిచేసిన టెండర్లు, ఆంధ్రప్రదేశ్, పి.డబ్ల్యు.డి.లో నమోదుచేయబడి, పనికెదుగునగా నుదహరింపబడిన, తరగతికి చెందిన, కంట్రాక్టర్లు మరియు పేరుపొందిన కంపెనీల వద్దనుండి కోరబడుచున్నవి. టెండర్లు తి. 25-10-1975 తేదీ సాయంత్రము 3-00 గంటల వరకు తీసుకొనబడును. అదేరోజున 3-30 గంటలకు టెండర్లు తెరవబడును.

క్రమ సంఖ్య	పని పేరు	ధరావత్తు సొమ్ము: టెండరు పత్రముతో చెల్లించవలసిన సొమ్ము	ధరావత్తు సొమ్ము: అగ్రిమెంటు సమయములో చెల్లించవలసిన సొమ్ము	పని పూర్తి చేయవలసిన కాలపరిమితి	టెండరు పత్రముల అమ్మకపు ధర	టెండరు పత్రముల స్వీకరణ తేదీ	టెండరు పత్రముల తెరవబడు తేదీ
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)
		రూ॥	రూ॥		రూ. పై.		
1.	భీమవరం-నరసాపురం రోడ్డు కి. మీ. 8.0 నుండి 15.0 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట	5200/-	3500/-	భీమవరం	52-13	12 నెలలు	మూడవ తరగతి మరియు అంతకంటే తరగతి కంట్రాక్టర్లు
2.	కాపూరు-లంకలకోడేరు రోడ్డు కి.మీ. 29.0 నుండి 33.0 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట	3700/-	2450/-	-డిటో-	52-13	6 నెలలు	-డిటో-
3.	కాపూరు-లంకలకోడేరు రోడ్డు కి.మీ. 33.0 నుండి 35.4 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట	2800/-

74-75కు కనీసపు బోనస్ నాలుగు శాతానికి తగ్గింపు

—రాష్ట్రపతిచే ఆర్డినెన్స్ జారీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25— 1974-75 సంవత్సరానికి బోనస్ చట్టంక్రింద కనీస బోనస్ 4 శాతంగా నిర్ణయిస్తూ రాష్ట్రపతి నేడు ఆర్డినెన్సు జారీచేశారు.

ఇంతకు పూర్వం కనీస బోనస్ 8 పాయింట్ 33 శాతంగా వుండేది.

వచ్చే సంవత్సరంనుంచి "మిగులు మొత్తాలను ఆర్జించని సంస్థలు ఏ విధమైన బోనస్ చెల్లించనవసరం లేదు" అని ఆర్డినెన్స్ పేర్కొంటున్నది.

ఎక్కువ వేతనాలు పొందే కార్మికుల ప్రమోజనానికై తప్పనిసరిగా చెల్లించి తీరవలసిన కనీస మొత్తాన్ని ప్రస్తుతపు 40 రూపాయలు, 25 రూపాయలనుంచి 100 రూపాయలు 60 రూపాయలకు పెంచడం జరిగింది.

వచ్చే సంవత్సరంనుంచి చెల్లించవలసిన కనీసపు బోనస్ నాలుగేళ్ళ కాలంలో అందుబాటులో ఉండే మిగులుపై ఆధారపడి వుంటుంది.

బోనస్ చెల్లించే నిమిత్తం వున్న మిగులు మొత్తం నామమాత్రంగావున్నప్పటికీ కూడా కనీస బోనస్ చెల్లించవలసి వుంటుంది. అసలు మిగులే లేనప్పుడు బోనస్ చెల్లించడమంటూ వుండదు.

బ్యాంకులు, జీవితబీమా కార్పొరేషన్, జనరల్ ఇన్సురెన్స్ కార్పొరేషన్, పోర్టు, డాక్ కార్మికులకు, పోటీలేని ప్రభుత్వ రంగ సంస్థలు, బోనసకు మారుగా ప్రభుత్వ నిర్ణయానుసారం ఎక్స్‌గ్రేషియా మొత్తాలు చెల్లిస్తాయి. ఆ విధంగా నిర్ణయించడంలో ఆయా సంస్థల ఆర్థిక పరిస్థితులు, వేతనాల స్థాయిని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది.

ఈ తరహా సంస్థల పనివారికి పదిశాతం గరిష్ఠ పరిమితి మేరకు బోనస్ చెల్లించడం జరుగుతుంది.

నష్టమైన సంస్థల విషయంలో 20 శాతం గరిష్ఠ పరిమితి కొనసాగుతుంది.

ఉత్పత్తి లేక ఉత్పాదన పాటవంపై బోనస్ ఆధారపడివుండేట్టుగా యజమానులు పనివారితో ఒప్పందాలు కుదుర్చుకొన్న సందర్భాలలో కూడా గరిష్ఠ బోనస్ 20 శాతానికి మించరాదని ఆర్డినెన్స్ విధిస్తున్నది.

"లాభాలు లేక ఉత్పత్తి లేక ఉత్పాదన పాటవం ఆధారంగా చెల్లింపు" అని బోనస్‌ను ఈ ఆర్డినెన్స్ నిర్వచించింది.

గరిష్ఠ పరిమితికి మించి బోనస్ చెల్లించే సంస్థలకు ఆదాయం పన్ను రాయితీలు వుండవు.

గత మూడు సంవత్సరాలుగా, సక్రమంగా చెల్లించే వాటిలోసహా అన్ని పారిశ్రామిక సంస్థలలో ఒక నెల వేతనం బోనస్‌గా చెల్లించడం జరుగుతూ వచ్చిందని, దాని వల్ల ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి సరిగ్గా విషమించిందని, ప్రభుత్వరంగ సంస్థల ఉత్పత్తుల ధరలు పెరిగాయని, పొదుపు పెట్టుబడులు క్షీణించాయని, నిరుద్యోగం ప్రబలిందని అధికార వర్గాలవారు వివరించారు.

ఈ నిర్ణయం గైకొనడంలోని ఉద్దేశ్యాన్ని కార్మికులు అర్థంచేసుకోగలరని, ప్రస్తుతపు క్లిష్ట పరిస్థితిని అధిగమించడంలో పూర్తిగా సహకరించగలరని అధికారవర్గాలవారు ఆశాభావం ప్రకటించారు.

'నిర్ణీత పరిమితికి మించి శ్రీమతి గాంధి ఎన్నికఖర్చు'

సుప్రీంకోర్టు విచారణలో శ్రీ శాంతిభూషణ్ వాదన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25—ఎన్నికల ప్రచారానికై ఉపయోగించిన 23 వాహనాలకై చేసిన ఖర్చులో "వ్యయపైన దాన్ని" ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నియోజకవర్గానికి కేటాయించిన పక్షంలో అసలు ఖర్చు నిర్ణీత ఎన్నికల వ్యయం పరిమితికంటే మించగలదని శ్రీ రాజ్‌నారాయణ్ తరపు న్యాయవాది శ్రీ శాంతిభూషణ్ నేడు సుప్రీంకోర్టులో తన వాదన కొనసాగిస్తూ పేర్కొన్నారు.

శ్రీ రాజ్‌నారాయణ్ క్రాస్ అప్పీల్ విచారణలో తన వాదన కొనసాగిస్తూ ఆ జీపులు, కార్లు రాయ్‌బరేలీ జిల్లాలోనే ఉపయోగించినట్లు బలమైన, లిఖిత పూర్వకమైన సాక్ష్యం వున్నదని శ్రీ శాంతిభూషణ్ అన్నారు.

శ్రీ అమర్‌నాథ్ దేవ్ కేసును ఉదహరిస్తూ, ఎన్నిక ఖర్చుల వివరాలను పూర్తిగా నివేదించడం అభ్యర్థి విద్యుక్త ధర్మమని శాసనం విధించింది. దానిలో అభ్యర్థి విఫలమైతే ఆ అభ్యర్థి ఎన్నిక ఖర్చును సమంజసంగా అంచనా చేయడం దేశం కర్తవ్యమని ఆయన అన్నారు.

రాయ్‌బరేలీ నియోజకవర్గంలో తమ అన్నారు.

విజయం సంభవమని భావించి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆ వాహనాలను మిగిలిన రెండు నియోజకవర్గాలలో ఉపయోగించి వుండవచ్చునని జస్టిస్ శ్రీ ఖన్నా అన్నారు. పరి అప్పుడు రాయ్‌బరేలీ నియోజకవర్గంలో పెట్టిన ఖర్చును అంచనా చేయడం ఎలాగు అయిన ప్రశ్నించారు.

ఆ విషయంపై వివరంగా సాక్ష్యం చెప్పగల సాక్షిని ప్రధానికి వున్నారని న్యాయవాది అన్నారు.

23 వాహనాలలో ఏ నియోజకవర్గంలో ఎన్ని ఉపయోగించారన్న దానికి ఖచ్చితమైన సాక్ష్యం వుండాలని జస్టిస్ శ్రీ ఖన్నా అన్నారు.

ఈ విషయంలో అనుమానం వున్నప్పుడు గెలుపొందిన అభ్యర్థికి అనుకూలంగానే నిర్ణయించాలని న్యాయవాది అంగీకరించారు.

పార్టీ పెట్టిన ఖర్చంతా అభ్యర్థి ఖర్చుల క్రింద లెక్కించాలని తాను అనలేదని, అయితే, అభ్యర్థి అనుమతితో చేసిన ఖర్చును ఆ అభ్యర్థి ఎన్నికఖర్చుగా భావించాలని శ్రీ శాంతిభూషణ్ అన్నారు.

రాష్ట్రంలో రోడ్లకు కేంద్రం గ్రాంటు పెంచే అవకాశం

న్యూఢిల్లీలో మంత్రి శ్రీ చనమోలు వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25— ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రహదారులకు సంబంధించి నాల్గవ ప్రణాళికలో పూర్తికాకుండా మిగిలిపోయిన పథకాల నిమిత్తం ప్రస్తుతం ఇస్తున్న గ్రాంటును కేంద్ర ప్రభుత్వం పెంచే అవకాశాలు వున్నాయి.

రాష్ట్రంలోవున్న జాతీయ రహదారులకు కేంద్రం కేటాయింపును పెంచాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి శ్రీ చనమోలు వెంకటరావు కేంద్ర షిప్పింగ్, రవాణా శాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌ను కలుసుకుని, కేంద్రం కేటాయింపును 2.8 కోట్లనుంచి కనీసం అయిదు కోట్లకు పెంచాలని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం కోర్కెపై ప్లానింగ్ కమిషన్‌కు, ఆర్థిక మంత్రిత్వ శాఖకు తెలపడానికి శ్రీ దీక్షిత్ అంగీకరించారని తరువాత విలేకరులతో మాట్లాడుతూ శ్రీ వెంకట్రావు చెప్పారు. ఈ సంవత్సరానికి కేంద్రం రోడ్ల నిధినుంచి కేటాయింపుకు 24 లక్షల రూపాయల నుంచి 30 లక్షలకు పెంచాలని కూడా తాను విజ్ఞప్తి చేసినట్లు కూడా తాను విజ్ఞప్తి చేసినట్టు శ్రీ వెంకటరావు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో పెదగుదలకు పథకాలు చేపట్టిన జాతీయ రహదారులు: మద్రాసు-కలకత్తా, షోలాపూర్-హైదరాబాద్, విజయవాడ, చిత్తూరు-బొంబాయి, హైదరాబాద్-నాగపూర్, అదనంగా విశాఖ



విసుకొండతాలూకా అగ్నిగుండాల గనులలో రెడ్‌కాన్ సెంట్రేటర్ ప్లాంటుకు ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో కేంద్ర పెట్రోలియంమంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ గనులను సందర్శించి నప్పటి ఫొటో. హిందూస్తాన్ కాపర్ లిమిటెడ్ చైర్మన్ శ్రీ ధవాన్, రాష్ట్ర మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ కె. చంద్రయ్య, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ అర్. ప్రభాకరరావులను ఫొటోలో చూడవచ్చు.

హైకోర్టు సిబ్బంది జీత భత్యాలపై ప్రధాన న్యాయమూర్తి సిఫార్సులు

రాష్ట్ర ప్రభుత్వం విధిగా ఆమోదించాలన్న నిర్దేశం లేదని సుప్రీంకోర్టు రూలింగ్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26— హైకోర్టు సిబ్బంది జీతభత్యాల విషయంలో ఆ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిచేసిన సిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వుండాలన్న నిబంధన ఏదీ లేదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సిబ్బంది జీతభత్యాల పరిమితిపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలుచేసిన అప్పీలును విచారించి సుప్రీంకోర్టు నిన్న ఈ తీర్పునిచ్చింది.

సిబ్బంది జీతభత్యాలకు సంబంధించిన సర్వీసునియమాలు రాజ్యాంగంలోని 229 (2) ఆర్టికల్ క్రింద గవర్నరు ఆమోదాన్ని పొందాలన్న నిర్దేశం కేవలం లాంఛన ప్రాయమైనదన్న అభిప్రాయం సరైనది కాదనికూడా సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

సిబ్బంది జీతభత్యాలపై వచ్చే సిఫారసులు రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నదని సుప్రీంకోర్టు పేర్కొన్నది.

అయితే సాధారణంగా, సామాన్యంగా ఇటువంటి సిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించాలని కూడా ఈ తీర్పులో పేర్కొనడం జరిగింది.

హైకోర్టు సిబ్బంది జీతభత్యాల విషయంలో వారితో సమాన హోదాగల సిబ్బందికి సచివాలయంలో అమలు చేస్తున్న జీతభత్యాలనే అమలుపరచాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిఫార్సు చేశారు. 1969 మార్చి, జూన్ నెలలో హైకోర్టు రిజిస్ట్రార్లు వ్రాసిన లేఖలలో ఈ సిఫార్సును రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తేవడం జరిగింది. అనేక రాష్ట్రాలలో సెక్రటేరియట్లు సిబ్బందికి వర్తించే జీతభత్యాలనే ఆయా రాష్ట్రాల హైకోర్టుల సిబ్బందికి ఇవ్వడం జరుగుతున్నదని కూడా ఈ లేఖలలో పేర్కొనడం జరిగింది.

అయితే ఈ విషయంలో ప్రధాన న్యాయమూర్తిచేసిన సిఫారసులను రాష్ట్ర ప్రభుత్వం తోసిపుచ్చింది.

దానిపై హైకోర్టుఉద్యోగులు కొందరు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఆ పిటిషన్లపై సుప్రీంకోర్టు ఈ రూలింగును ఇచ్చింది.

హైకోర్టు సిబ్బంది నియామకం, సర్వీసు నిబంధనలను రూపొందించడంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి అత్యున్నతాధికారాలు ఉన్నాయని, ఈ దృష్ట్యా ఈ విషయాలలో రాజ్యాంగంలోని 229 (2) ఆర్టికల్ మేరకు గవర్నరు ఆమోదానికి ప్రతిపాదనలను పంపడం కేవలం లాంఛనప్రాయమే కనుక వాటిని తోసిపుచ్చడం జరుగరాదని హైకోర్టు అభిప్రాయపడింది. ఆ విషయంలో హైకోర్టు అభిప్రాయం తప్పని సుప్రీంకోర్టు అభిప్రాయపడి, రాజ్యాంగంలోని 229 వ ఆర్టికల్ పరిధి దృష్ట్యా హైకోర్టు సిఫార్సులను సాధారణంగా ఆమోదించడం జరగాలని సూచించింది.

దేశ, విదేశాలలో రూపాయి కొనుగోలు శక్తి పెరుగుదల

ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25— దేశంలోను, విదేశాలలోను రూపాయి కొనుగోలు శక్తి పెరిగిందని ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ చెప్పారు.

తమ మంత్రిత్వ శాఖలకు సంబంధించిన పార్లమెంటు సభ్యుల సంప్రతింపుల సంఘం సమావేశంలో మాట్లాడుతూ శ్రీ సుబ్రహ్మణ్యం పౌండ్ స్టెర్లింగ్‌లో రూపాయి మారకం రేటును తెగగొట్టడానికి గల కారణాలను వివరించారు.

ప్రభుత్వం తీసుకొన్న చర్యలు సత్ఫలితాలు చర్చల సందర్భంలో పూర్తి పద్దతును వ్యక్తిగతంచేసినట్టు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

పౌండు, స్టెర్లింగు నుంచి రూపాయి మారకం రేటును విడగొట్టిన అనంతరం రూపాయి మారకపు విలువకు సంబంధించి ఎదురయ్యే ఎటువంటి అనందిగ్ధ పరిస్థితులనైనా తొలగించడానికి రిజర్వుబ్యాంకు తగిన స్పష్టమైన ఆదేశాలు జారీచేయగలదని చెప్పారు.

పెట్రోలు ధరలు పెంచాలని పెట్రోలు ఉత్పత్తి దేశాలు చేస్తున్న ప్రతిపాదన తేలేవరకు ప్రభుత్వం ఈ విషయంలో వేచివుండాల్సిందని ఒక సభ్యుడు వ్యక్తం చేసిన అభిప్రాయాన్ని ప్రస్తావిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం పెట్రోలు ధరలు పెరిగేలోగానే ఈ నిర్ణయం తీసికొనాలని ప్రభుత్వం భావించిందని అన్నారు.

శ్రీయుతులు మనూభాయ్‌షా, భూపేష్ గుప్తా, వీరేంద్ర అగర్వాల్ ఈ సందర్భంగా జరిగిన చర్చలో పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ ఆర్థిక దుస్థితి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, సెప్టెంబరు 26—శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ ప్రస్తుతం తీవ్రంగా ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది.

ద్యోగులలో బహుకొద్ది మొత్తం మాత్రమే వున్నట్టు తెలుస్తున్నది. ఆరు లక్షల రూపాయలు ఇవ్వగలమని వాగ్దానం చేసిన తిరుపతి దేవస్థానంవారు ప్రతి ఏడాది పూర్తి మొత్తాన్ని చెల్లించడంలేదు.

ఈ పరిస్థితులలో తన ఆదాయాన్ని పెంచుకొనడానికి యూనివర్శిటీ మరిన్ని చర్యలు గైకొంటున్నది.

యూనివర్శిటీలో అదనపు ఉద్యోగాలు భారీ వున్నాయని ప్రకటించగా ఎనిమిది వేలు దరఖాస్తులు వచ్చాయని. తద్వారా దరఖాస్తు రుసుం క్రింద 56వేల రూపాయల ఆదాయం వచ్చిందని తెలియవచ్చింది.

ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని బట్టి యూనివర్శిటీ పాలకవర్గం తన ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితిలో వున్నట్టు తెలుస్తున్నది.

అయితే యూనివర్శిటీ వైస్-ఛాన్సలరు డాక్టరు గి. జె రెడ్డి యూనివర్శిటీ రిజర్వు నిధుల జోలికి పోకుండా తన ఉద్యోగులను సక్రమంగా జీతాలు చెల్లించగలుగుతున్నారు.

10 లక్షల మేరకు అమ్మకంపన్ను ఎగవేత

ఢిల్లీలో అధికారుల పట్టివేత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26— రాజధానిలోని సెలివిజన్ సెట్లు తయారు చేసే సంస్థలు ఒక కోటి రూపాయల మేరకు సెలివిజన్ మడిసరకులు ప్యాకింగువస్తువులు కొనుగోలు విషయంలో రెక్కలు చూపించడంతో అమ్మకం పన్ను ఎగవేతను పట్టుకున్నట్టు ఢిల్లీ పరిపాలనలు నిన్న చెప్పారు.

అమ్మకంపన్ను శాఖ ప్రత్యేక దర్యాప్తు విభాగం గత 10 రోజుల దర్యాప్తులో తొమ్మిది. పదిలక్షల మేరకు పన్ను చెల్లించకుండా మొత్తం వ్యాపారం లెక్కలు దాచిపేసినట్టు కనుగొన్నట్టు చీఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ శ్రీ రాధారమణ్ విలేకరులకు తెలియజేశారు.

ప్రభుత్వ చర్యలవల్ల ధరల పెరుగుదల నిరోధం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26—అత్యవసర స్థితి ప్రకటించిన తరువాత మూడు నెలల కాలంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదలను అరికట్టడానికి, కొరతలను తీర్చడానికి కేంద్ర పరిశ్రమలు, సివిల్ సప్లయిస్ మంత్రిత్వ శాఖ పెక్కు ఆర్థిక, చట్టపరమైన చర్యలు తీసుకున్నదిన మంచి ఫలితాలు వచ్చాయని విన్న విడుదలచేసిన అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

ఆ చర్యలవల్ల దాదాపు అన్ని నిత్యావసరవస్తువులు తేలికగా లభ్యమౌతున్నాయని, ధరలు తగ్గుదలను తోడ్పడినట్టు ఆ ప్రకటనలో తెలియజేశారు. ధరలు ఇప్పుడు సహేతుకమైనస్థాయిలో స్థిరపడ్డాయని తెలియజేశారు.

వ్యాపారస్తులు, వినియోగదారులు దొంగ నిల్వచేయడం బాగా తక్కువ స్థాయికి తగ్గిపోయింది. నిత్యావసర వస్తువులు లభ్యంచేయగలరని, ధరలను అదుపులో పెట్టగలరన్న విశ్వాసం అధికారులపై ప్రజలకు ఏర్పడిందని ఆ ప్రకటనలో వివరించారు.

సత్తెనపల్లి తాలూకాలో యాసిడ్, గ్లిసరిన్ ఫ్యాక్టరీ

50లక్షలతో స్థాపన: శ్రీమతి జయప్రద వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 26 — గుంటూరుజిల్లా సత్తెనపల్లి తాలూకాలో రాష్ట్ర పారిశ్రామిక ఆర్థిక కార్పొరేషన్ తోడ్పాటుతో సుమారు 50 లక్షల రూపాయల ఖర్చులో ప్రభుత్వ రంగంలోగాని లేక ప్రైవేటు రంగంలోగాని యాసిడ్ గ్లిసరిన్ ఫ్యాక్టరీని నెలకొల్పడం జరుగుతుందని కోస్తా జిల్లాల అభివృద్ధిబోర్డు అధ్యక్షురాలు శ్రీమతి భవనం జయప్రద చెప్పారు.

షట్పాత్ర పథకంక్రింద ఈ జిల్లాలో ఆసిడ్, గ్లిసరిన్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనికోసం కోస్తా జిల్లాల అభివృద్ధిబోర్డు అయిదు లక్షల రూపాయల మొత్తాన్ని కేటాయించినట్టు ఆమె పేర్కొన్నారు.

పొగాకు కంపెనీల పారిశ్రామిక వివాదం

హైదరాబాద్, సెప్టెంబరు 26 — నేషనల్ టుబాకో కంపెనీ, గోల్డెన్ టుబాకో కంపెనీల యాజమాన్యాలకు, పనివారికి మధ్యగల వివాదాలపై తిరిగి విచారణ జరుపడానికై పారిశ్రామిక ట్రిబ్యునల్ గుంటూరు లేబర్ కోర్టు ప్రధానాధికారి శ్రీ ఎం. ఎస్. శర్మ నియమితులైనారు.

'ఉత్పత్తిని పెంచుదాం - సౌభాగ్యాన్ని పొందుదాం'

ఎకరంపైన భూమిగల రైతులకు ధాన్యం లెవీ విధింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 25— బియ్యం, ధాన్యం రవాణాను క్రమబద్ధం చేయడానికి ప్రస్తుతం రాష్ట్రంలో ఎనిమిది జిల్లాలు వున్నాయి. అమ్మం, నల్గొండ జిల్లాలు ఒక జిల్లాగా వున్నాయి. 1975-76 సంవత్సరానికి ప్రభుత్వం ఆమోదించిన ప్రొక్యూర్‌మెంట్ విధానానికి అనుగుణంగా నల్గొండ జిల్లాను విడిగా ఒక జిల్లాగా ఏర్పరిచి, అమ్మం జిల్లాను ఇతర తెలంగాణా జిల్లాలను కలవడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ మేరకు 1970 ఆంధ్రప్రదేశ్ బియ్యం, రవాణాపై ఆంక్షల ఉత్తర్వును సవరించడం జరిగింది. ఇది వెంటనే అమలులోకి వస్తుంది. కొత్త జిల్లాలు ఈ కింది విధంగా వుంటాయి:

జిల్లా నెంబరు	జిల్లాలో చేరివుండే జిల్లాలు
I	కృష్ణా, పశ్చిమ గోదావరి
II	గుంటూరు
III	ప్రకాశం, నెల్లూరు
IV	తూర్పు గోదావరి
V	నల్గొండ
VI	కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు
VII	వరంగల్, హైదరాబాద్, విశాఖపట్నం, ఆదిలాబాద్, మెదక్
VIII	విశాఖపట్నం, శ్రీకాకుళం

ప్రతి సంవత్సరం ఫిబ్రవరి ఒకటవ తేదీనుంచి ఆగస్టు 31 వరకు ఈ మధ్య కాలంలో నెల్లూరు, ప్రకాశం జిల్లాలను ఒకే జిల్లాగా కాక, విడివిడి జిల్లాలుగా పరిగణిస్తారు.

లెవీ పరిమితులలో మార్పులు

కడచిన సంవత్సరం వరి పండించిన విస్తీర్ణం 2½ ఎకరాలకంటే తక్కువగా వుంటే దానికి లెవీ వసూలు చేయలేదు. అయితే, ఈ ఏడు మేజర్ ఇరిగేషన్ వనరుల కింద మాత్రమే మినహాయింపు పరిమితికి ఒక ఎకరం, అంతకు తక్కువ విస్తీర్ణంలో చేసిన పంటకు వుంటుంది. ఎకరం అంతకంటే తక్కువ భూమికి ఎకరానికి రెండు క్వింటాళ్ళ చొప్పున లెవీ విధిస్తారు. ఇంతకంటే మార్పు ఏమీలేదు.

ఉత్పత్తిదారుల లెవీ ఉత్తర్వు కింద ప్రస్తుత రేట్ సీజనుకు వర్తించే లెవీ ఈ కింది విధంగా వుంటుంది.

పరిగణించిన విస్తీర్ణం	జిల్లా నెం. I, II, III, IV, V, VI లో ఇరవై ఎకరాల కింద పండించిన పంటలకు	జిల్లా నెం. VII, VIII లో ఇరవై ఎకరాల కింద పండించిన పంటలకు	ఇతర వనరుల కింద పండించిన పంటల విషయంలో ఎకరానికి విధించే లెవీ రేటు
1. ఒక ఎకరం అంతకు లోపు	—లేదు—	—లేదు—	
2. ఎకరంపైన 2½ ఎకరాల లోపు	2 క్వింటాళ్ళు	—లేదు—	
3. రెండున్నర ఎకరాల పైన, అయిదు ఎకరాల లోపు	3 క్వింటాళ్ళు	1 క్వింటాల్	
4. అయిదు ఎకరాలపైన 10 ఎకరాలలోపు	4 క్వింటాళ్ళు	3 క్వింటాళ్ళు	
5. పది ఎకరాల పైన	5 క్వింటాళ్ళు	4 క్వింటాళ్ళు	

సర్వే ఆఫ్ ఇండియా ఆఫీసర్ల మధ్య వ్యత్యాసాలు

సర్వీస్ నిబంధనలు కొట్టివేస్తూ హైకోర్టు తీర్పు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 25 — "సర్వే ఆఫ్ ఇండియా"కు చెందిన సివిలియన్, సైన్యంనుంచి రిక్రూట్ అయిన సిబ్బంది మధ్య వ్యత్యాసం చూపే నిబంధనలను కొట్టివేస్తూ రిట్ దరఖాస్తుపై రాష్ట్ర హైకోర్టు ఖాయాలిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. సాంబశివరావు, న్యాయమూర్తి శ్రీ వి. మాధవరావు తీర్పు చెప్పారు.

సైన్యంనుంచి రిక్రూట్ అయిన ఆఫీసర్ సీనియారిటీని, ప్రమోషన్లు, వేతనాల విషయంలో వారికిగల ప్రత్యేక సదుపాయాలను సవాలుచేస్తూ శ్రీ సి. సుబ్రహ్మణ్యం, మరొక సివిలియన్ ఆఫీసర్ రిట్ దాఖలుచేశారు. ఈ శాఖలలో క్లాస్ వన్ ఉద్యోగాలకు డైరెక్టు రిక్రూట్‌మెంటు ద్వారా, డిపార్టుమెంటల్ ప్రమోషన్ ద్వారా, సైన్యంనుంచి రిక్రూట్‌మెంట్ ద్వారా నియామకాలు జరిగినవి.

నైఋతి పార్శ్వం మీదుగా ఎవరెస్ట్ శిఖరం ఆరోహణ

టన్బుంధా, సెప్టెంబరు 25—బ్రిటిష్ బృందానికి చెందిన ఇద్దరు అత్యంత కష్టభరితమైన నైఋతి పార్శ్వంమీదుగా ఎవరెస్ట్ శిఖరారోహణలో నిన్న కృతకృత్యులైనారు.

ఈ మహోన్నత శిఖరంపై మానవుడు అడుగిడిన తదుపరి 22 సంవత్సరాలలో ఈ మార్గాన శిఖరాగ్రాన్ని చేరుకోవడం ఇదే ప్రథమం.

ఈ విజేతలు చేర్లు డుగల్ హాస్టన్, డూగ్ స్కాట్.

బాలుని మోసగించి ఉంగరాల అపహరణ

పటమటలో సంఘటన

విజయవాడ, సెప్టెంబరు 25— మొన్న మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఆర్యవైశ్యగతి చదువుతున్న ఎం.ఉపేంద్ర అనే విద్యార్థిని గుర్తుతెలియని ఒక వ్యక్తి మభ్యపెట్టి అతనివద్దవున్న రెండు ఉంగరాలను అపహరించిన ఉదంతం ఇక్కడ పటమటలో జరిగింది.

ప్రవ్యరి ఆశ్రమం సమీపంలో రోటి విద్యార్థులలో కలిసి అడుకుంటున్న, ఒక యువకుడు సైకిల్‌పైచ్చి ఉపేంద్రకు నమ్మకం కలిగించి, తీవ్రంగా పనిచేస్తున్న తల్లిదండ్రులు చెప్పి రింగ్‌రోడ్డు మీదుగా ఇ. ఎస్. ఐ. ఆసుపత్రివరకు తీసుకువెళ్ళాడట.

ఎన్. సి. సి. ఆఫీసులో పనిచేస్తున్న మీ తండ్రి తెలుసునని, తన ఉంగరాలు పోయినవని చూపి ఇస్తానని చెప్పి ఉపేంద్ర చేతికిపున్న ఉంగరాలను యువకుడు తీసుకున్నాడట. ఇ. ఎస్. ఐ. ఆసుపత్రిలో కొంతభాగం ఎన్. సి. సి. ఆఫీసు అని, మీ నాన్నను తీసుకువస్తానని విద్యార్థిని నమ్మించి, ఆసుపత్రి గేటువద్ద వుంచి తాను వెళ్ళిపోయాడట.

గుంటూరు, ప్రకాశంజిల్లాలలో 150రక్షితమంచినీటిపథకాలు

నెదర్లాండ్స్ సహకారంతో అమలుపరచనున్నట్టు శ్రీమతి భవనం జయప్రద వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 26 — త్వరలోనే గుంటూరు, ప్రకాశం జిల్లాలలో సుమారు 150 గ్రామాలకు రక్షిత మంచినీటి సరఫరా పథకాలను అమలుపరచనున్నట్టు కోస్తా జిల్లాల అభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీమతి భవనం జయప్రద నేడిక్కడ వెల్లడించారు.

ఈ పథకాలను అమలు చేయడానికి నెదర్లాండ్స్ దేశం తగు నిధులను సమకూర్చడానికి అంగీకరించినదని కూడా శ్రీమతి జయప్రద "ఆంధ్రజ్యోతి" ప్రతినిధికి తెలియచేశారు.

ఈ గ్రామాల నీటిలో ఫ్లోరిడ్ పాలు ఎక్కువగా వుండి, ప్రజలకు ఆరోగ్య హానికలుగచేస్తున్నందున, ఈ పథకాలను చేపట్టవలసివచ్చినట్టు ఆమె వివరించారు.

గుంటూరు జిల్లాలో మెట్ట ప్రాంతాలైన సత్తెనపల్లి, పల్నాడు, వినుకొండ తాలూకాలకు చెందిన 20 గ్రామాలలోను, ప్రకాశం జిల్లాలో సుమారు 125 గ్రామాలలోను ఇట్టి పథకాలను అమలు జరుపుతారు.

ముఖ్యంగా వినుకొండలోని రక్షిత మంచినీటి సరఫరా పథకం ఒక్కదానికే అయిదున్నర లక్షల రూపాయల వరకు ఖర్చు కాగలదని ఆమె తెలిపారు.

ఈ మొత్తం డబ్బు అసు సూత్రాల పథకం కింద కాని. అయిదవ పంచవర్ష ప్రణాళిక కింద కాని వచ్చేనిధులు కావనీ ఇవి అదనపు నిధులని శ్రీమతి జయప్రద స్పష్టీకరించారు.

ఈ పథకాల వివరాలను అప్పుడే ప్రణాళికా సంఘం పరిశీలనకు పంపామని త్వరలోనే నిర్మాణాన్ని చేపట్టవున్నామని కోస్తా ప్రణాళికా, అభివృద్ధి సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి భవనం జయప్రద విపులీకరించారు.

మహారాష్ట్ర బ్యాంకి శాఖకు ప్రారంభోత్సవం

గుంటూరు, సెప్టెంబరు 26— మహారాష్ట్ర బ్యాంకి గుంటూరు శాఖకు నేటి ఉదయం జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కాసు వెంగళరెడ్డి ప్రారంభోత్సవం చేస్తూ చిన్నపరకాల అమలుకు బ్యాంకులు నిధులలో కొంత భాగాన్ని కేటాయించవలసిన సూచించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు డాక్టరు చిగురుపాటి నాగేశ్వరరావు అధ్యక్షత వహిస్తూ బ్యాంకులలో రెడ్‌టేపిజాన్ని నిర్మూలించవలసిన విజ్ఞప్తి చేశారు.

గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య ముఖ్యఅతిథిగా పాల్గొంటూ కొన్ని సందర్భాలలో బ్యాంకులు హామీలు లేకుండానే అప్పులు ఇవ్వవలసిన కోరారు.

బ్యాంకి ఆఫ్ మహారాష్ట్రా ప్రాంతీయ అసిస్టెంట్ మేనేజరు శ్రీ పి.ఎస్.ఎం. సుందరం తొలుత స్వాగతం పలుకుతూ దేశంలో తమ బ్యాంకికి ఇది 411 వ శాఖ అని, ఆంధ్రప్రదేశ్‌లో అరవదని వెల్లడించారు.

స్థానిక బ్యాంకి ఏజంటు అభినందన లతో కార్యక్రమం విజయవంతంగా ముగిసినది.

శ్రీకాకుళంలో శ్రీ జి.ఆనంద్‌కు సన్మానం

శ్రీకాకుళం, సెప్టెంబరు 26—వర్తమాన సినీ నేపథ్య గాయకులు శ్రీ జి. ఆనంద్ ఇటీవల స్వస్థలమైన శ్రీకాకుళం వచ్చిన సందర్భంగా సుకుమార్ ఆర్టిస్ట్రీ వారు శాంతినివాస్‌లో అయనకు అభినందన సభను ఏర్పాటుచేశారు.

సభకు కలెక్టరు పి.వి. శ్రీ జి. వెంకటరెడ్డి అధ్యక్షత వహించి, సన్మానితుని సత్కరించారు.

శ్రీ చిట్టిబెనర్జీ స్వాగతం పలికారు. శ్రీ జి. ఆనంద్ ఆర్కెస్ట్రాలో

విశాఖ జిల్లాలో అదనంగా లక్ష ఎకరాల సాగు

8.18 కోట్ల ఖర్చుకాగల బృహత్తర పథకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 26— విశాఖ జిల్లాలో ఇప్పటివరకు వాతావరణ పరిస్థితులు కడచిన ఏడాదితో పోల్చితే చాలా సంతృప్తికరంగా వున్నాయని ఇప్పటివరకు వచ్చిన మెట్ట పంటలు మంచి దిగుబడి నిచ్చాయని కలెక్టరు శ్రీ కె. జయధారతరెడ్డి చెప్పారు.

20 సూత్రాల ఆర్థిక పథకం అమలుకు ఉద్దేశించిన సమీక్ష సంఘం తొలిసమావేశాన్ని మొన్న ప్రారంభిస్తూ, భూగాణి పైర్లుకూడా బాగానే వున్నాయని అన్నారు.

జిల్లాలో ధరల పరిస్థితి గురించి ప్రస్తావిస్తూ, నిత్యావసర వస్తువులన్నీ వెలుపల నుంచి రావలసి వున్నందువల్ల ఇతర ప్రాంతాలతో పోల్చితే జిల్లాలో ధరలు కొంచెం ఎక్కువగానే వున్నాయని ఆయన అన్నారు. పారిశ్రామికీకరణ హెచ్చుగా వుండడంవల్ల నిత్యజీవితావసర వస్తువులను ఎక్కువ కేటాయించవలసిన అవసరం కలదని ఈ కమిటీ అభిప్రాయపడింది.

జిల్లాలో పెక్కు సహకార సంఘాలు, మిల్కీ సూపర్‌బజార్లు నెలకొల్పాలని సంకల్పించామని, ఈ నెలాఖరుకు చాలావరకు ఏర్పాటు కావచ్చునని కలెక్టర్ చెప్పారు.

గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు కంట్రోల్ వస్త్రాలను కేటాయించాలని సభ్యులు సూచించారు. జిల్లాలో 11 లక్షల మంది జనాభాకు కార్డుల ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీని ఆహార సలహా సంఘాలు పర్యవేక్షిస్తున్నాయి.

భూగర్భ జలాలు

ఆహారోత్పత్తి పెంచడానికి భూగర్భ జలాల వనరులను పెంచడానికి జిల్లాలో ఉధృతం ద్వారా సర్వే జరపాలని సంకల్పించినట్టు ఆయన చెప్పారు.

ఇరిగేషన్ పథకాలకు అత్యధిక ప్రాధాన్య మివ్వడం జరుగుతుందని, ఎట్నూత్ర ప్రణాళికక్రింద వచ్చే గ్రాంటులలో అధిక భాగాన్ని ఇందుకే వినియోగించగలమని ఆయన అన్నారు.

అయినవ ప్రణాళికాంతానికి అదనంగా లక్ష ఎకరాలను సాగులోకి తీసుకొనిరావడానికి 8.18 కోట్ల రూపాయలు ఖర్చుకాగల ఒక బృహత్తర ప్రణాళికను రూపొందించినట్టు శ్రీ జయధారతరెడ్డి చెప్పారు.

వరాహ, తాండవ వంటి మధ్యరకం ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తికావస్తున్నదని ఆయన అన్నారు.

కోనం, రైవాడ ప్రాజెక్టుల నిర్మాణాన్ని త్వరితం చేయాలని సమీక్ష సంఘం సభ్యులు సూచించారు.

ఈ ప్రాజెక్టుల నిర్మాణం పని 1976 జనవరినాటికి ప్రారంభంకాగలదని, అన్ని మైనర్ ఇరిగేషన్ పనులు ఈ ఆర్థిక సంవత్సరాంతానికి పూర్తికాగలవనిమైనర్ ఇరిగేషన్ అధికారులు చెప్పారు.

భూసంస్కరణలు

భూ కమతాల పరిమితి చట్టం అమలు గురించి కలెక్టర్ వివరిస్తూ, కమతాలను సంబంధించిన 1100 డిక్లరేషన్ల పరిశీలన పూర్తిఅయినదని, ఇప్పటివరకు 220 ఎకరాల మెట్టభూమి మిగులు తేలిందని కలెక్టర్ వెల్లడించారు.

విద్యుత్ పథకాలు

విశాఖపట్నం జిల్లాకు 60 మెగావాట్ల విద్యుచ్ఛక్తి అవసరమని, ఇందుకు ఒక బృహత్తర పథకాన్ని తయారుచేశామని. దీనివ్రకారం విశాఖపట్నం చుట్టుప్రక్కల రెండు, మూడు సబ్‌స్టేషన్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని శ్రీ జయధారతరెడ్డి తెలియజేశారు.

ఈ కేంద్రాలను నెలకొల్పినప్పుడు ఎరిశ్రమలకు నిరంతరాయంగా విద్యుచ్ఛక్తి సరఫరా కాగలదనికూడా ఆయన చెప్పారు.

విజయవాడ నుంచి 400 కె.వి. లైన్ ఒకటి విశాఖపట్నానికి వేస్తున్నారని, ఇది త్వరలో పూర్తికాగలదని. రూపొందిన ఎత్తిపోతల ప్రకారం బాచ్ ఇండ్. సీలేరుల నుంచి కూడా విశాఖకు లైన్లు వేస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.

14 లక్షల వ్యయంతో భూమి సేకరించి పేదలకు పంపిణీచేసే కార్యక్రమం కొనసాగుతున్నదని ఆయన అన్నారు.

విశాఖపట్నంలో 1500 పట్టాలు పంపిణీ చేశామని. మరి వెయ్యి పట్టాలు త్వరలో పంపిణీ చేయగలమని శ్రీ జయధారతరెడ్డి పేర్కొన్నాయి.

ఇందుకోసం కడచిన ఏడాది కేటాయించిన మూడు లక్షల రూపాయలను పూర్తిగా వినియోగించినట్టు శ్రీ జయధారతరెడ్డి వెల్లడించారు.



నడదవోలు బస్సుస్టాండులో ప్రయాణికులకు సౌకర్యాల కొరత

నిడదవోలు, సెప్టెంబర్ 26— నిడదవోలు ఆర్.టి.సి.బస్సుస్టాండ్‌లో ప్రయాణీకులు తలదాచుకోనడానికి తగు వసతిలేక పెక్కు ఇబ్బందులకు గురి అవుతున్నారు. వర్షాకాలంలో ప్రయాణీకుల ఇక్కట్లు చెప్పనలవి కాదు. సాయంత్రంలో రోడ్లు ప్రక్కన ప్రయాణీకులు పడిగాపులు పడవలసి వస్తున్నది. ఇటీవల వర్షంపడినప్పుడు బస్సుస్టాండ్ పరిస్థితి ఏలా వున్నదీ పై ఫొటోలో చూడవచ్చు.

ఇక్కడ బస్సుస్టాండును పెరుగు పరచవలసివున్నదిగా పెక్కు సార్లు ఆర్. టి. సి. ఉన్నతాధికారులకు విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకపోయిందని నడదవోలు లయన్సుక్లబ్ పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మన్ శ్రీ సి. కె. వి. దేవర తెలియజేసున్నారు.

వరదబాధితుల నిధికి సింగరేణి కాలరీస్ ఉద్యోగుల విరాళం

ఒకరోజు వేతనం ఇవ్వడానికి నిరయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, సెప్టెంబరు 26— సింగరేణి కాలరీస్ ఆక్టింగ్ జనరల్ మేనేజర్ శ్రీ ఎం. వాసుదేవన్ విజ్ఞప్తిని పురస్కరించుకొని కాలరీస్ ఉద్యోగులు ఒకరోజు వేతనాన్ని ప్రధాని వరదబాధితుల నిధికి విరాళంగా ఇవ్వాలని నిశ్చయించుకున్నారు.

వరదబాధితుల నిధికి సింగరేణి కాలరీస్ తరఫున చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఆరు లక్షల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు ఈవరకే అందజేశారు.

లక్ష రూపాయల విలువచేసే వస్త్రాలను పరిశ్రమల మంత్రి శ్రీ పి. జనిరెడ్డికి ఆక్టింగ్ జనరల్ మేనేజరు శ్రీ వాసుదేవన్ అందజేశారు.

ఇద్దరు ఉగ్రవాదుల అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, సెప్టెంబరు 26— నారన్న, రాధక్క దళానికి చెందిన ఇద్దరు ఉగ్రవాదులు సీతమ్మ అనే లక్ష్మిని, మదకం చంద్రయ్య అన్న ఎర్రప్పను కొత్తగూడెం పోలీసు అసిస్టెంట్ సూపరింటెండెంటు శ్రీ సి. కె. రావు, పాల్వంచ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. తిరుపతిరెడ్డి, కొత్తగూడెం సబ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ ఎం. వెంకటరెడ్డి, శ్రీ పాల్ తోడ్పాటుతో మొన్న గటుమళ్ళ గ్రామం సమీపాన జరిగిన ఘర్షణలో అరెస్టు చేసినట్టు ఇక్కడికి ఆలస్యంగా అందిన వార్తవల్ల తెలుస్తున్నది.

ఇటీవల పాల్వంచలో జరిగిన ఘర్షణలో ఈ ఇద్దరు పాల్గొన్నారని. ఆ సంఘటనలో బుల్లెట్ వల్ల సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రామిరెడ్డి పొత్తికడుపుకు దెబ్బతగిలినట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నదని వార్తలో తెలుపబడినది.

కర్నూలు జిల్లా గ్రామ కొట్లాటలో ఒకనిమృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 26— కర్నూలు జిల్లాలోని గోసానిపల్లి గ్రామంలో ఇటీవల తెలుగు మానికనం జన్న మరి ఆరుగురు కలిసి కర్రలతో దాడిన ఫలితంగా తెలుగు కిష్టన్న అనే వ్యక్తి కర్నూలు ఆస్పత్రిలో నిన్న మరణించినట్టు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

తెలుగు లక్ష్మన్న ఖుషాత్రై లక్ష్మి దేవికి నిందితులలో ఒకరితో అక్రమ సంబంధం వున్నందువల్ల ఈ వివాదం జరిగిందని తెలుస్తున్నది.

విజయపురి కేంద్రంగా కొత్త తాలూకా ఏర్పాటు

రెండు మాసాలలో నిర్ణయం గైకొననున్నట్టు రెవిన్యూమంత్రి శ్రీ నరసారెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయపురి, సెప్టెంబర్ 26— విజయపురిని తాలూకాగా చేయుటకు రెండు మాసాలలో ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందని రెవిన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి నిన్న తెలియచేశారు.

రెవిన్యూ మంత్రి "ఆంధ్రజ్యోతి" ప్రతినిధికి ప్రత్యేకంగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఈ విషయం తెలుపుతూ, రెవిన్యూబోర్డు దీనిపై తీవ్రంగా ఎరిశీలిస్తున్నదని అన్నారు.

ప్రస్తుతం నల్గొండ జిల్లాలోని విజయపురి (ఉత్తరం)ను తాలూకా కేంద్రంగా చేసి, గుంటూరు జిల్లాలోని విజయపురి (దక్షిణం)ను కూడా చేర్చడం జరుగుతుందని మంత్రి తెలియచేశారు.

నూతన తాలూకాలో పెద్దపూర సమితిని పూర్తిగాను, దేవరకొండ తాలూకాలోని కొన్ని గ్రామాలను చేర్చడం జరుగుతుందనికూడా మంత్రి తెలిపారు.

దీనితోపాటు కోదాడను సబ్-తాలూకా చేసే అవకాశాలుకూడా ఉన్నాయని ఆయన అన్నారు.

నల్గొండ జిల్లాలోని మిగతా తాలూకాలతో పోల్చి చూసినప్పుడు మిర్యాలగూడెం, హుజూర్‌నగర్ తాలూకాల ఆదాయం, జనాభా విపరీతంగా పెరగడం వల్ల పరిపాలనా సౌలభ్యం కొరకు విజయపురి తాలూకా ఏర్పాటు అవసరమని ప్రభుత్వం భావిస్తున్నది.

మిర్యాలగూడెం తాలూకాలో భూమి శిస్తువల్ల సాలీన 69 లక్షల 24 వేల రూపాయలు, వాణిజ్య పన్నులవల్ల నాలుగు లక్షల 66 వేలు, హుజూర్‌నగర్ తాలూకాలో భూమిశిస్తువల్ల సాలీన కోటి రూపాయలు, వాణిజ్య పన్నులవల్ల తొమ్మిది లక్షలు ఆదాయం వస్తున్నది. మిగిలిన తాలూకాలలో భూమిశిస్తు ఆదాయం ఎనిమిది లక్షలు మాత్రమే వున్నట్టు రెవిన్యూ మంత్రి వివరించారు.

ప్రస్తుతం విజయపురి పి. డబ్ల్యు. డి. ఆధ్వర్యంలో వుంది. ఇకముందు గ్రామ పంచాయతీగా చేయవలసి వుంటుంది అని మంత్రి అన్నారు.

మిర్యాలగూడెం తాలూకాలో భూమి పరిమితి డిక్లరేషన్లు 40 వేలకు పైగా వున్నందువల్ల ప్రస్తుతం వున్న ఒక ట్రిబ్యునల్‌కు తోడుగా రెండవదికూడా ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు.

తాడేపల్లిగూడెం మార్కెట్‌లో కొత్త ధాన్యం

జయ బస్తా 53 రూపాయలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 26— 'జయ' వంటి కొత్తధాన్యం మార్కెట్‌లోకి రావడం, రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు వ్యాపారులు ముందుకు రాకపోవడంలో కొత్త ధాన్యం (జయ) బస్తా ధర 53 రూపాయలకు తగ్గింది.

పశ్చిమ గోదావరి జిల్లా రైసు మిల్లర్లు తమ వద్దగల బియ్యం, నూకలను అమ్మివేసినప్పుడు మాత్రమే కొత్తధాన్యం కొనుగోలుకు ఆసక్తి చూపగలరు.

రాబీ ధాన్యం, బియ్యం, నూకలు విపరీతంగా నిల్వ వుండడంవల్ల కొత్తధాన్యం నిల్వచేసుకొనడానికి కూడా పశ్చిమ గోదావరి రైసుమిల్లర్లకు తగు సదుపాయం లేదు.

గురజాడ జయంతి

స్థానిక ట్యుటోరియల్ స్కూల్‌లో మొన్న శ్రీ ఎం. సీతారామయ్య అధ్యక్షతన గురజాడ అప్పారావు జయంత్యుత్సవం జరిగింది.

శ్రీ చక్రపాణి మృతికి శ్రీ జి. ఆర్. వర్మ సంతాపం

ప్రముఖ చలనచిత్ర నిర్మాత, రచయిత శ్రీ చక్రపాణి మృతికి స్థానిక రచయిత శ్రీ జి. ఆర్. వర్మ తన సంతాపం తెలియజేస్తూ, బెంగాలీ సాహిత్యంపట్ల తెలుగు పాఠకులలో ఆసక్తికలిగించడానికి ఆయన విశేష కృషి చేశారని అన్నారు.

కడప లో భూగర్భంలో బిలం

కొత్త ఇరిగేషన్ చెరువు సమీపంలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, సెప్టెంబరు 26—కడపలోని కొత్త ఇరిగేషన్ చెరువు చేరువ నేడు భూగర్భంలో ఒక బిలం ఏర్పడింది. కన్నెలవాగు కొత్త ఇరిగేషన్ చెరువు వద్ద నీటిపూట ఇటీవల ఏర్పడింపని తెలిసి జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎల్. సంజీవరెడ్డి నిన్న ఉదయం కాజీపేట వెళ్ళారు. కన్నెలవాగు కొత్త ఇరిగేషన్ చెరువుకు రెండు ఫర్లాంగుల దూరంలో ఈబిలం ఏర్పడుతుండడం కనుగొనాలని, భూగర్భంలో ఏర్పడుతున్న ఈబిలంవల్ల కొత్తగా నిర్మించిన కన్నెలవాగు చెరువుకు ప్రమాదమేమీ జరగదనిఆయన నేడు ఇక్కడ చెప్పారు.

ఈ భూగర్భ బిలాన్ని పరిరక్షించడానికే కాక, భూగర్భ శాస్త్రవిభాగం అధికారులు పరిశీలించడానికి వీలుగా దానిని పరిరక్షించే జాగ్రత్త చర్యలు, దానివల్ల ఇరిగేషన్ చెరువుకు ప్రమాదాలేమీ జరుగకుండా నిరోధించే చర్యలు తన స్థాయిలో తీసుకొంటున్నామని జిల్లా కలెక్టరు వివరించారు. ఇప్పుడు భూగర్భంలో ఏర్పడిన బిలాన్ని పరిశీలించడానికి అవసరంఅయ్యే పరికరాలతో వెంటనే ఇక్కడికి రావలసిందిగా కర్నూలులోని భూగర్భశాస్త్ర విభాగం అధికారులను తాను కోరాననికూడా ఆయన చెప్పారు.

కడప జిల్లాలో పెన్నకు వరద

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, సెప్టెంబరు 26— పెన్నానదికి మూడు రోజులక్రితం తద్ధృతంగా వరదలు వచ్చాయి. ఇప్పుడు 40 వేల క్యూసెక్కుల వరద నీరు నదిలో ప్రవహిస్తున్నట్టు అందిన వేళారు.

కడప పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎ.పి. రాజన్ జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లకు ఈ వరదల గురించి హెచ్చరిక సూచనలు చేశారు.

జిల్లా కలెక్టర్ శ్రీ పి. ఎల్. సంజీవరెడ్డి నిన్న ఉదయం కడప తాలూకా కాజీపేట ఫిర్కా పరిహద్దులో ఇటీవల కన్నెలవాగు పరిక్షత్రవ్రవిలిచిన కొత్త చెరువును చూడడానికి వెళ్ళారు. ఈ చెరువు నీటి పట్టం మూడు అడుగులకు పెరిగినట్టు వార్తలు అందాయి.

ఈ చెరువు గండు పడకుండా వుంచేందుకు అధికారులుజాగరూకతచర్యలు తీసుకున్నట్టు తెలుస్తున్నది. పి డబ్ల్యూడి ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీరు కూడా తన సిబ్బందితోసహా కన్నెలవాగు చెరువు వద్దకు వెళ్ళారు.

తూకాలు, కొలతలశాఖ అధికారుల దాడులు

కడపలోని తూకాలు, కొలతల శాఖ అధికారులు పట్టణంలోని వివిధ ప్రాంతాలలో దాడులు జరిపి వర్తకులు తప్పుడు తూకాలు; కొలతలకు ఉపయోగించే వస్తువులను స్వాధీనం చేసుకొని వారిపై కేసులు పెట్టారు.

వచ్చే నెల తణుకులో ఉచిత నేత్రచికిత్సాశిబిరం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తణుకు, సెప్టెంబరు 26— స్థానిక లయన్స్‌క్లబ్ ఆధ్వర్యాన వచ్చేనెల 19న ఇక్కడి జిల్లా పరిషత్తు హైస్కూలులో ప్రారంభమయ్యే ఉచితనేత్ర చికిత్సా శిబిరం 27వ తేదీవరకు కొనసాగుతుందని క్లబ్ కార్యదర్శి శ్రీ ఇ. సోమేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ శిబిరంలో చికిత్సపొందగోరు నేత్ర రోగులకు హైదరాబాదులోని సరోజినీదేవి నేత్ర వైద్య శాఖ సూపరింటెండెంటు మన్మశ్రీ డాక్టర్ పి. శివారెడ్డి తన వైద్య బృందం సభ్యులతో కలసి పరీక్షించి శస్త్ర చికిత్సలు చేయడానికి అంగీకరించినట్టు ఆయన పేర్కొన్నారు.

19, 20 తేదీలలో రోగులను పరీక్షించడం, వారికి 21 22 తేదీలలో శస్త్ర చికిత్సలుచేయడం జరుగుతుందని, అవసరమైన పూర్తి అయినవారిని 23వ తేదీ నుంచి 27వ వరకు శిబిరంలో వుంచి వారికి సపర్యలు చేయడం జరుగుతుందని, రోగులకు సహాయం చేయడానికి వచ్చే వారి సంబంధీకులకు కూడా ఉచిత భోజన వసతి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, నేత్ర రోగులకు ఉచితంగా కళ్ళద్దాలు సప్లై చేస్తారని శ్రీ సోమేశ్వరరావు వివరించారు.

వాంతుల నివారణ బిళ్ళలు

తిరుమల కొండలకు వెళ్ళే యాత్రికులకు ఉచితంగా పంపిణీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, సెప్టెంబరు 26— తిరుమల కొండకు వెళ్ళే యాత్రికులకు వాంతులు కాకుండా అరికట్టడానికి రోడ్డు రవాణా సంస్థవారు నడిచునుంచి సప్తగిరి సర్వీసులోను, లింక్ సర్వీసులోను "అవోమిన్" మాత్రలను ఉచితంగా పంచి పెడుతున్నారు. ఈ విధంగా చేయడం రాష్ట్రంలో ఇదే మొదటి పర్యాయం.

కార్పొరేషన్ సభ్యుడు శ్రీ సి. దాస్ యాత్రికులకు ఆ బిళ్ళలను పంచిపెట్టడం ద్వారా ఈ కార్యక్రమానికి ప్రారంభోత్సవంచేశారు.

ఈ ప్రాజెక్టు ప్రారంభించేముందు పలువురు డాక్టర్లతో సంప్రతించి, వారి సలహాలు, సూచనలు తీసుకున్నట్టు డిస్ట్రిక్టు మేనేజర్ శ్రీ టి. వి. సుబ్బారావు తెలియచేశారు. గర్భిణీ స్త్రీలు, గుండె జబ్బు వున్నవారు ఈ బిళ్ళలు ఉపయోగింపకూడదని డాక్టర్లు సలహా ఇచ్చినట్టు కూడా ఆయన చెప్పారు.

డిపో మేనేజర్ శ్రీ దాల్బప్రసాద్ పంచన సమర్పణ చేస్తూ, కాలక్రమంలో, ప్రత్యేక బస్సులలో తిరుమలకు వెళ్ళే యాత్రికులకు యిటువంటి ఉచిత సౌకర్యాలు కల్పించడం జరుగగలదని చెప్పారు. ప్రత్యేకబస్సు టిక్కెట్టు మూడు రూపాయలు.

అనుమానాస్పద స్థితిలో యువతి మరణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, సెప్టెంబరు 26— ఇక్కడి ట్రంకు రోడ్డులోని ఒక మిలిటరీ హోటల్ యజమాని కోరలు శ్రీమతి గుడివాడ ధనలక్ష్మి (25 సంవత్సరాలు) శవం హోటల్ దావిలో కనిపించింది. గొంతు హత్యచేసినట్టు వైద్య పరీక్షలవల్ల తెలిసింది. ఈమెకు నాలుగు, రెండు సంవత్సరాల వయస్సుగల కుమార్తలు వున్నారు. వీరిది స్వర్ణగ్రామం. సుమారు నాలుగు సంవత్సరాలుగా ట్రంకురోడ్డులో మిలిటరీ హోటలు నడుపుతున్నారు. కుటుంబ కలహాలు ఈ దుర్ఘటనకు కారణంగా భావిస్తున్నారు.

ఒంగోలు పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. ధర్మయ్య పర్యవేక్షణలో ఒకటవ టౌన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జె. హెచ్. చక్రపాణి దర్యాప్తు చేస్తున్నారు. ఇంతవరకు ఎట్టి అరెస్టులు జరగలేదు.

బెర్చర్లలో ఆంధ్ర బ్యాంకి బ్రాంచి

మంత్రి శ్రీ మహేంద్రనాథ్‌చే ప్రారంభం

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 26— మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఏర్పాటైన ఆంధ్ర బ్యాంకి 387వ బ్రాంచికి రాష్ట్ర మార్కెటింగ్ వ్యవహారాల మంత్రి పి. మహేంద్రనాథ్ ఇటీవల ప్రారంభోత్సవం చేస్తూ బ్యాంకి లక్ష్యాలు, ఆశయాల సాధనకై బ్యాంకి అధికారులు చేసే కృషికి తోడ్పడవలసిందని పర్తులకు, రైతులకు, తదితరులకు విజ్ఞప్తి చేశారు.

తొలుత బ్యాంకి అసిస్టెంట్ జనరల్ మేనేజరు శ్రీ శర్మ మంత్రికి, సభికులకు స్వాగతం చెప్పి, ప్రతిన్నరోడు రైతుకు ప్రోత్సహించడం, లక్ష పరిశ్రమల ప్రగతికి తోడ్పడడం తమ సంస్థ లక్ష్యమని అన్నారు.

ఆంధ్ర బ్యాంకి తెలంగాణా ప్రాంతీయ మేనేజరు శ్రీ మూర్తి బ్యాంకి డిపాజిట్ల వివరాలు గురించి తెలియచేశారు. బ్యాంకి మేనేజరు శ్రీ సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

బొదేపల్లి వర్తకుని వద్ద రేషన్ కార్డుల స్వాధీనం

సివిల్ సప్లైస్ స్పెషల్ తహసీల్దార్ ఇటీవల దాదేపల్లిలోని వరంధాముడు కిరాణా దుకాణాన్ని సోదాచేసి, అతను అక్రమంగా కొన్నట్టు చెప్పబడుతున్న 6 ఏ గ్రూప్ రేషన్ కార్డులను పరిశీలించి వానిపై, రాష్ట్ర కంట్రోల్ రూల్స్ ఉల్లంఘన కింద కేసు పెట్టారు.

వివిధ వృత్తి సంఘాల మధ్య సామరస్యం, సదవగాహన

వరంగల్లు జిల్లా మత్స్య పారిశ్రామికుల సదస్సులో శ్రీ హయగ్రీవాచారి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్లు, సెప్టెంబరు 26 — వివిధ వృత్తి సంఘాలవారు పరస్పరం కీచులాడుకోవడం, వర్గవైషమ్యాలను పెంచుకోవడంతగదని, వారిమధ్య సామరస్యం సదవగాహన పెంపొందవలెనని ఇక్కడి వరంగల్లుజిల్లా మత్స్య పారిశ్రామికుల సదస్సును ప్రారంభిస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ టి. హయగ్రీవాచారిమొన్న విజ్ఞప్తిచేశారు.

మత్స్య పారిశ్రామికులు అధునాతన పద్ధతులలో చేపలను పెంచడం, పట్టడం చేసి అభివృద్ధిపరుచుకోవలసిన, వీరిలో విద్యావంతులైన నిరుద్యోగులు సయితం బస్తీలలో ఉద్యోగాల కోసం ప్రదక్షిణాలు చేసేకంటే ఈ వృత్తిలోనే తమ మేధాశక్తిని ఉపయోగించి పెక్కు పరిశోధనలు సాధింపతగునని ఆయన హితవు పలికారు.

చేపల మాంసం మంచి పౌష్టికాహారమని మత్స్యకారులు గుర్తుంచుకోవలెనని శ్రీ హయగ్రీవాచారి వర్ణించారు.

వరంగల్లు గంగపుత్ర సంఘం అధ్యక్షుడు దుర్గేశ్వరాలయంలో జరిగిన ఈ సదస్సుకు జిల్లా కాంగ్రెసు వైస్-ప్రెసిడెంటు శ్రీ జి. సత్యనంద్ అధ్యక్షత వహించారు. శ్రీ సి. ఉపేంద్ర స్వాగతం పలికారు.

స్థానిక వినిసయదారుల మండలి అధ్యక్షులు శ్రీ కిషన్‌రావు, జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ రామారావు, అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్, ఉపాధ్యక్షులు శ్రీ పెంబెర్తి కట్టయ్య, జిల్లా చెనుకబడిన తరగతుల సంఘం అధ్యక్షులు శ్రీ నల్ల పిన్నయ్య, జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షులు శ్రీ బడుకం రాజారాం, పట్టణ కాపు అధ్యక్షులు శ్రీ రాజనరసు, శ్రీయుతులు ఎడాగు సాయిలు, గాజుల జనార్దన్, పరిమళ సర్వయ్య, జి. వెంకటార్య, టి. రంగనాయకులు, భండారు నాగభూషణరావు ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ పాకాల వెంకట స్వామి వందన సమర్పణం చేశారు.

సదస్సుకు ముందు వరంగల్లు జిల్లా పట్టణ సంఘాలకు నూతన కార్యవిర్వాహక వర్గాలను ఎన్నుకొని, కొన్ని తీర్మానాలను ఆమోదించారు.

తూకాలు, కొలతలశాఖ అధికారుల దాడులు

కడపలోని తూకాలు, కొలతల శాఖ అధికారులు పట్టణంలోని వివిధ ప్రాంతాలలో దాడులు జరిపి వర్తకులు తప్పుడు తూకాలు; కొలతలకు ఉపయోగించే వస్తువులను స్వాధీనం చేసుకొని వారిపై కేసులు పెట్టారు.

వచ్చే నెల తణుకులో ఉచిత నేత్రచికిత్సాశిబిరం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తణుకు, సెప్టెంబరు 26— స్థానిక లయన్స్‌క్లబ్ ఆధ్వర్యాన వచ్చేనెల 19న ఇక్కడి జిల్లా పరిషత్తు హైస్కూలులో ప్రారంభమయ్యే ఉచితనేత్ర చికిత్సా శిబిరం 27వ తేదీవరకు కొనసాగుతుందని క్లబ్ కార్యదర్శి శ్రీ ఇ. సోమేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ శిబిరంలో చికిత్సపొందగోరు నేత్ర రోగులను హైదరాబాదులోని సరోజినీదేవి నేత్ర వైద్య శాఖ సూపరింటెండెంటు మన్మశ్రీ డాక్టర్ పి. శివారెడ్డి తన వైద్య బృందం సభ్యులతో కలసి పరీక్షించి శస్త్ర చికిత్సలు చేయడానికి అంగీకరించినట్టు ఆయన పేర్కొన్నారు.

19, 20 తేదీలలో రోగులను పరీక్షించడం, వారికి 21 22 తేదీలలో శస్త్ర చికిత్సలుచేయడం జరుగుతుందని, అవసరమైన పూర్తి అయినవారిని 23వ తేదీ నుంచి 27వ వరకు శిబిరంలో వుంచి వారికి సపర్యలు చేయడం జరుగుతుందని, రోగులకు సహాయం చేయడానికి వచ్చే వారి సంబంధీకులకు కూడా ఉచిత భోజన వసతి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, నేత్ర రోగులకు ఉచితంగా కళ్ళద్దాలు సప్లై చేస్తారని శ్రీ సోమేశ్వరరావు వివరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ, మురుగునీటి పథకము విభాగము,
సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము,
స్పెషల్ డ్రైనేజీ సర్కిల్ — చీరాల, ప్రకాశం జిల్లా

టెండరు నోటీసు

నెం. 6/75—76/1586 M Dated 18—9—1975

ఈ దిగువ సుదహరించిన పనికి, లంప్సమ్ ఫారములలో సీల్డు టెండర్లు 1. 2 మరియు 3 వరకుగల రిజిష్టర్డు సివిల్ కంట్రాక్టర్ల నుండి పిలుస్తున్నాము ఫారములనుండి. దిగువ సంతకముదారుచే ది. 15—11—75 సాయంత్రం 3—30 గంటల వరకు తీసుకొని అదే రోజు సాయంత్రము 4—00 గంటలకు తెరువబడును

క్రమ సంఖ్య	పని పేరు	టెండరు ఫారము వెల	డిపాజిట్ మొత్తము	కాంట్రాక్టు పనిని పూర్తి చేయవలసిన కాలము	టెండరు ఫారము అమ్మే చివరి తేదీ
		రు.	రు.		రు.పై
1.	గుంటూరు జిల్లా, దాచేపల్లి తాలూకా—చింతలపూడి గ్రామం వద్ద కొల్లిపర్ల వ్రేయిను మీద K. M. 4.00 (M 2/7) వద్ద సింగిల్ లేన్ బ్రిడ్జి నిర్మించుట.	2.115/—	1.410/—	ఆరు నెలలు	36—50

2. టెండరు దాఖ్యుమెంట్ల కొరకు దరఖాస్తులు ఈ కార్యాలయము ఆఫీసు ది. 5-11-75 వరకు ఆఫీసు పనిచేయు సమయములలో ఉదయము గం. 10—30 నుండి సాయంత్రము 5-00 గంటల వరకు చేరవచ్చును. సదరు లేక తదుపరి చేరు దరఖాస్తులు అంగీకరింపబడవు. దరఖాస్తుదారులు సదరు దరఖాస్తునకు తమ రిజిష్టర్డు కంట్రాక్టరు అయిన విషయము తెల్పు సర్టిఫికేటును జతపర్చవలెను. సరైన సర్టిఫికేటులేకుండా లేదంటే ఇచ్చు దరఖాస్తులు అంగీకరింపబడవు.

3. టెండరు షెడ్యూలు సూపరింటెండింగ్ ఇంజనీరు, చీరాల వారి కార్యాలయమునందు ది. 6-11-75 నుండి 11-11-75 వరకు ఆఫీసు పనిచేయు దినములలో ఉదయము గం॥ 10-30 నుండి సాయంత్రము 5-00 గంటల వరకు అమ్మబడును.

4. టెండరు షెడ్యూల్సు బరీదు "882 క్యాప్ రెమిడెన్సెస్. పి. డబ్ల్యు రెమిడెన్సెస్ III అడ్డర్ రెమిడెన్సెస్" టు ది డ్రెడిట్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డ్రెయినేజి డివిజను, పొన్నూరు వారిపేర సబ్ ట్రెజరీలో చెల్లించి, సదుపరచాను టెండరు షెడ్యూల్సు కొరకు పెట్టుకొను దరఖాస్తునకు జతపర్చవలెను టెండరు షెడ్యూల్సు స్వయముగాగాని, వారి అధికారము పొందిన ఏజెంట్ల ద్వారాగాని పొందవచ్చును. టెండరు షెడ్యూల్సు బరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు.

5. ఎట్టి కారణము తెలియపర్చకుండా ఏ టెండరునైనను, లేదా అన్నిటెండర్లనైనను ఏ దశనందైనను నిరాకరించుటకు చీరాల స్పెషల్ డ్రైనేజి సర్కిలు, సూపరింటెండింగ్ ఇంజనీరువారికి సంపూర్ణ అధికారము కలదు.

6. ఇతర వివరములు సూపరింటెండింగ

ఆగ్నేయ రైల్వే

నోటిఫికేషన్

ప్రస్తుతం అమలులోవున్న టైమ్ టేబిల్ గడువు

ది. 1-10-1974 నుండి అమలులో ఉన్న ఈ రైల్వే యొక్క టైమ్ టేబిల్ ది. 31-10-1975 వరకు పర్తించును. కొత్త టైమ్ టేబిల్ ది. 1-11-1975 నుండి అమలులోనికి వచ్చును.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్.

ఆంధ్రప్రదేశ్: పబ్లిక్ వర్క్సుశాఖ, నిటిపారుదలశాఖ

సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము

నెల్లూరు సర్కిల్, నెల్లూరు.

చిట్ టెండరు నోటీసు

నెం. 9/1975-76 కాంట్రాక్టు పద్ధతి-లంప్సమ్

నీలువేసిన టెండర్లు I, II, మరియు III వ తరగతులలో జి.ఓ నెం. 1077 పి. డబ్ల్యు. డి. తేది. 10-7-67 ప్రకారం రిజిస్టర్డు కాబడిన కాంట్రాక్టర్ల వద్ద నుండియు ప్రసిద్ధిగాంచిన కాంట్రాక్టు సంస్థల నుండియు ఈ దిగువ కనుపరచిన పనులకుగాను నెల్లూరు సర్కిల్, సూపరింటెండింగ్ ఇంజనీరు/నీటిపారుదల శాఖ/నెల్లూరు వారిచే తేదీ. 27-10-1975 న సాయంకాలము 3-00 గంటల వరకు తీసుకొనబడును. అదే రోజున సాయంకాలము గం. 4-30 నిమిషములకు దరఖాస్తుదారుల సమక్షమునగాని. వారి అనుమతి పొందిన ప్రతినిధుల చేతనగాని తెరవబడును

వరుస క్రమం	పని పేరు	టెండరు ఫారం వెల	కాంట్రాక్టు విలువ	ఇ.ఎ.డి	పని పూర్తి కాలము
1	2	3	4	5	
పనిపేరు: నెల్లూరు జిల్లా, ఆత్మకూరు తాలూకా, సోమశిల ప్రాజెక్టు					
		రు.	రు.		
1.	ఉపపని : ప్రాజెక్టు వద్ద ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారికి నర్సరీ అనిస్టెంటు ఇంజనీర్లకు నివేశన గృహములు నిర్మించుట.	52-00	5000/-	అరు నెలలు	
2.	ఉపపని : ప్రాజెక్టువద్ద 'ఏ' టైపు జంట నివేశన గృహములు నిర్మించుట-8 బ్లాకులు	52-00	11000/-	అరు నెలలు	
3.	ఉపపని : ప్రాజెక్టు వద్ద 'బి' టైపు జంట నివేశనగృహములు నిర్మించుట-8 బ్లాకులు	52-00	6750/-	అరు నెలలు	
4.	ఉపపని : ప్రాజెక్టు వద్ద 'డి' టైపు (ఒక బ్లాకులో 6 ఇండ్లు కలిగిన) నివేశన గృహములు నిర్మించుట-3 బ్లాకులు.	52-00	3750/-	అరు నెలలు	
5.	ఉపపని : ప్రాజెక్టు వద్ద ఒక డివిజన్ ఆఫీసు-రెండు సబ్ డివిజన్ ఆఫీసు భవనములు నిర్మించుట	52-00	5375/-	అరు నెలలు	
6.	ఉపపని: ప్రాజెక్టువద్ద డార్మిటరీ నిర్మించుట	52-00	4200/-	అరు నెలలు	

1. టెండరు షెడ్యూలుకుగాను దరఖాస్తులు తీసికొను ఆఖరు తేదీ 24-10-1975: ఆ తేదీకి పైబడి ఇచ్చినటువంటి దరఖాస్తులు సాధారణముగా అనుమతింపబడవు.

2. టెండరు డాక్యుమెంట్లు సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయములో తేదీ. 20-10-1975 నుండి తేదీ. 24-10-1975 వరకు కార్యాలయము పని చేయు కాలములో పొందవచ్చును. (కార్యాలయము పనిచేయు కాలము ఉదయం 10-30 గంటల నుండి సాయంకాలం 5-00 గంటల వరకు).

3. టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి. వారి వద్ద తీసుకొన్న పత్రములోనే దాఖలుచేయవలయును. ఇతర పత్రములలో స్వీకరింపబడవు. టెండరు పత్రముల ఖరీదు గవర్నమెంటు ఖజానాలో చెల్లించి నదరు దరఖాస్తులో జతపరచి సూపరింటెండింగ్ ఇంజనీరు. పి.డబ్ల్యు.డి. (నీటి పారుదల శాఖ) నెల్లూరు సర్కిల్, నెల్లూరు వారికి పంపవలయును. టెండరు పత్రములు పోస్టు ద్వారా పంపబడవు. టెండరు పత్రములు కావలసిన వారు స్వయముగా సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము ద్వారా పై నుదహరించిన విధముగా అయా తేదీలలో పొందవచ్చును.

4. టెండరు చేయువారు వారియొక్క దరఖాస్తుల వెంట వారు రిజిష్టరు కాబడిన ధృవపత్రములను తప్పని సరిగా జతపరచవలయును. పై నుదహరించిన ధృవీకరణ పత్రములను దరఖాస్తులో కాని టెండరు పత్రములు తీసుకొను సమయమునకాని దాఖలు చేయని ఎడల సదరు దరఖాస్తు దారులకు టెండరు పత్రములు ఇవ్వబడవు.

5. టెండరు పత్రముల ఖరీదు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు. సోమశిల ఇన్వెస్టిగేషన్ డివిజన్ నెం. 1 రు.పి.డబ్ల్యు.డి. నెల్లూరు ఖాతాలో ఈ క్రింద కనుపరచిన హెడ్ ఆఫ్ అక్కౌంటులో జమకట్టవలయును. "882 క్యాష్ రెమిటెన్సెస్—పి.డబ్ల్యు.డి. అదర్ రెమిటెన్సెస్.

6. టెండరు పత్రముల ఖరీదు మనిఆర్డరుద్వారా కాని, బ్యాంకు డ్రాఫ్టు ద్వారా కాని అంగీకరింపబడదు.

7. పై పనులకు ధరావతు సొమ్ము ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, పి. డబ్లు. డి., సోమశిల ఇన్వెస్టిగేషన్ డివిజన్ నెం. 1 రు. నెల్లూరు, పేరిట "రెవిన్యూ డిపాజిట్" ఖాతాకు జమచేసిన బ్యాంకు డ్రాఫ్టుగాని, ఖజానా చలానాగాని టెండరులో జత చేయవలయును. లేనిచో టెండర్లు తిరస్కరింపబడును.

8. ధరావతు మొత్తంలో రు. 10,000/-(అక్షరాల పదివేల రూపాయలకు) తప్పనిసరిగా బ్యాంకు డ్రాఫ్టు రూపమున గాని, ఖజానా చలానా రూపములోగాని చెల్లింపవలయును. మిగిలిన ధరావతు సొమ్ముకు బ్యాంకు గ్యారంటీ అంగీకరింపబడును. ధరావతు చెల్లింపని టెండర్లు నిరాకరింపబడును.

9. సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి., నెల్లూరు వారికి ఏ ఒక్క టెండరు గాని అన్ని టెండర్లు గాని ఎట్టి కారణము చూపించకనే తిరస్కరించుటకు అధికారము కలదు.

10. చీఫ్ ఇంజనీరు. పి. డబ్ల్యు. డి., మేజర్ ఇరిగేషన్, ఆంధ్రప్రదేశ్ హైదరాబాదు, వారి దగ్గర రు. 50,000/-లు డిపాజిట్టు చేసినటువంటి కంట్రాక్టర్లు మాత్రము ఈ పనులకుగాను వారికి చూపబడిన ధరావతులో 2/3 వంతు మాత్రము చెల్లించిన చాలును. చీఫ్ ఇంజనీరు. పి. డబ్ల్యు. డి., మేజర్ ఇరిగేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు, వారి దగ్గర, రు. 50,000/-లు డిపాజిట్టు చేసినటువంటి కంట్రాక్టర్ బిల్లుల నుండి 3⅓ పర్సెంటు చొప్పుననూ ఇతర కంట్రాక్టర్ల బిల్లులనుండి 7½ పర్సెంటు చొప్పుననూ తదుపరి ధరావతు సొమ్ము పట్టుకొనబడును.

(సం) బి. వి. రెడ్డి,
సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.,
నెల్లూరు సర్కిల్, నెల్లూరు.

1143/Advt/75/22/9/75.

రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించేవారికి ప్రోత్సాహం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 26— ఆంధ్రప్రదేశ్‌లో ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్స్ కెమికల్స్‌రంగాలలో పరిశ్రమలస్థాపనకు అవకాశంవున్నట్టు 1975-76 సంవత్సరానికిగాను భారత ప్రభుత్వం పరిశ్రమంకై జారీచేసినమార్గదర్శకసూత్రాల వల్ల తెలుస్తున్నది.

రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్ ఈ విషయాన్ని ప్రకటిస్తూ, ఆసక్తి కలిగిన పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహాయ సంపత్తులను ప్రభుత్వం అందజేయగలదని హామీ ఇచ్చారు.

ఆకాశవాణి

ఆదివారం, సెప్టెంబరు 28

విజయవాడ

ఉ॥ 8-20 పొట్టివాడు-గట్టివాడు: సీరియల్ నాటిక 3వ భాగం. రచన: నండూరి సుబ్బారావు. 9-10 అద్దాల లలితాదేవి: గాత్రం, బి. సీతామహాలక్ష్మి: వయొలిన్, జి. వి. సుబ్రహ్మణ్యశర్మ: మృదంగం. మ॥ 11-45 చిత్రతరంగిణి. 2-10 ఎస్.వి.వి. జగన్నాథాచార్యులు: గాత్రం, ఎ. రామస్వామి: వయొలిన్ డి. మోహనరావు: మృదంగం. 3-00 "అసుర సంధ్య"—నాటకం. రచన: గిజేళ్ పాత్రో, సమర్పణ: గురుజాడ నాట్య మండలి, విశాఖపట్నం. సా॥ 7-15 లాంలోని పశుగణాభివృద్ధి క్షేత్రంపై వాసవ చిత్రణ. సమర్పణ: హాసు సుంతరావు. 7-45 పురాణ కాలక్షేపం: పొదిలి లక్ష్మీనారాయణశాస్త్రిచే భారతం నుంచి. 8-00 ఈమాసపు పాట. 8-05 సీతాపతిగారి సంసారం-సీరియల్ రూపకం రచన: పురాణం సుబ్రహ్మణ్యశర్మ. 8-15 సరస వినోదిని. సమర్పణ: జంధ్యాల మహతీశంకర్.

హైదరాబాద్ ఎ

ఉ॥ 6-40 సూక్తిముక్తావళి: ఇలియా పీటర్. 7-15 సంస్కృత స్వీయకవితలు: టి. వెంకటేశ్వరశర్మ. ఎస్. బి. విజయసారథి, నళినీ పరాడ్‌కర్. 8-20 షేక్ హుస్సేన్ సాహెబ్: క్లారినెట్. 9-30 మీరు కోరిన పాటలు. మ॥ 1-30 శ్రీలు-సాంఘిక ప్రతిపత్తి: సమర్పణ: రస విహారి మిల్స్. 2-10 'ఖడ్గతిక్కన' సీరియల్ నాటిక. సా॥ 5-30 సిథిల్ బెనర్జీ: సితార్, అల్లారఖా: తబ్లా. 6-30 వేలూరి సుబ్రహ్మణ్య శాస్త్రిచే పురాణ కాలక్షేపం 7-15 'వ్యవసాయ విజ్ఞాన యాత్ర' రూపకం: సమర్పణ: వై.జి. రెడ్డి. 7-45 ఈ మాసపుపాట: పాడినవారు: కె.బి.కె. మోహన్‌రాజు. 7-50 జానపద కవితా వైభవం: ప్రసంగం. 8-15 మాతృభాషలో పరిపాలన: వావిలాల గోపాలకృష్ణయ్య ప్రసంగం.

హైదరాబాద్ బి

సా॥ 8-35 సుగమసంగీత్: శంకర్ దాస్ గుప్తా, కుముద్ తుంకర్లి. బేగం అఖ్తర్.

యువవాణి: ఉ॥ 7-20 టి. పార్థసారథి ఆంగ్లప్రసంగం. సా॥ 7-05 "మరో ప్రపంచం"నాటిక. 4వ భాగం. సమర్పణ: శివసంధి కళాబృందం.

విశాఖపట్టణం

సా॥ 5-30 గిరిజనుల కార్యక్రమం. 6-45 చిత్రరంజని 8-00 'కుక్కకాటుకు చెప్పుదెబ్బ' (హైడ్రోఫోబియా)—డాక్టర్ హయగ్రీవరావు ప్రసంగం. 9-30 టి. మంగరాజు భాగవతారిజీచే హరికథ.

కడప

ఉ॥ 7-45 ఎ.కె.సి. నటరాజన్: క్లారినెట్, 9-30 శ్రోతలు కోరిన పాటలు. సా॥ 5-30 రాగరంజని.

క్రీడాభిరామం

విజయవాడలో రాష్ట్ర బిలియర్డ్స్ పోటీలు

అక్టోబరు 22 నుంచి నిర్వహణకు సన్నాహాలు

విజయవాడ, సెప్టెంబరు 26— రాష్ట్ర బిలియర్డ్స్, స్నూకర్ ఛాంపియన్‌షిప్ పోటీలు వచ్చేనెల 22 నుంచి ఇక్కడి ఆంధ్ర జింఖాన ఆవరణలో జరుగుతాయని ఆంధ్ర జింఖాన గౌరవ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ పోటీలకు ఎంట్రీల స్వీకరణకు ఆఖరు తేదీ అక్టోబరు 6.

డేవిస్‌కప్ టెన్నిస్ పోటీలపై రేడియో కామెంటరీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26—ఈ నెల 27, 28, 29 తేదీలలో అమృతసర్‌లో జరుగనున్న తూర్పు మండలం డేవిస్‌కప్ పోటీలపై ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం హిందీ, ఇంగ్లీషులలో ప్రత్యక్ష వ్యాఖ్యానం ప్రసారం చేస్తుంది.

మొదటిరోజు కామెంటరీ మధ్యాహ్నం 12-30గంటలకు, 28న 3-05 గంటలకు, 29న 1-10 గంటలకు ప్రారంభమవుతుంది.

బొంబాయి రంజీ టీమ్ కెప్టెన్‌గా శ్రీ గవాస్కర్

బొంబాయి, సెప్టెంబరు 26— టెస్ట్ ఓపెనర్ శ్రీ సునీల్ గవాస్కర్ బొంబాయి రంజీ ట్రోఫీ జట్టు కెప్టెన్‌గా సెలెక్షన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. శ్రీ గవాస్కర్ ఒకసారి శ్రీ వాడేకర్ కెప్టెన్‌గావుండి గాయపడగా బొంబాయి జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించారు.

కర్ణాటక ఫుట్‌బాల్ జట్టుకు 2 వేల రూపాయల బహుమతి

బెంగళూరు, సెప్టెంబరు 26— విజయ్ ట్రాఫీ గెలుచుకొనినందుకు రాష్ట్ర ఫుట్‌బాల్ జట్టుకు రెండువేల రూపాయల నగదు బహుమతి ఇవ్వాలని కర్ణాటక ప్రభుత్వం నిశ్చయించింది.

30న విజయవాడలో వాలీబాల్ జూనియర్ క్రీడాకారుల జట్టు ఎన్నిక

విజయవాడ, సెప్టెంబరు 26—అంతర్ జిల్లా వాలీబాల్ క్రీడా పోటీలలో పాల్గొనే జూనియరు బాలబాలికల (క్రీడాకారుల) జట్టును ఈ నెల 30న ఇక్కడ మునిసిపల్ స్టేడియంలో ఎన్నిక చేస్తారు. ఈ ఎన్నికలలో పాల్గొనగోరువారు ఆ రోజు ఉదయం 8 గంటల లోపల మునిసిపల్ స్టేడియంలో కృష్ణాజిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షునికి తెలియచేయాలని సంస్థ అధ్యక్షుడు శ్రీ బి.గోపాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

ఆసుపత్రులలో మధ్యాహ్నం కూడా ఔట్‌పేషెంట్ వార్డు

హైదరాబాద్, సెప్టెంబరు 26— జనరల్ ఆసుపత్రులు, జిల్లా, తాలూకా కేంద్రాలలోని ఆసుపత్రులు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఔట్‌పేషెంట్ వార్డులను మధ్యాహ్నం పూట కూడా తెరచి వుంచాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశించింది. ఈ నిర్ణయం అక్టోబర్ ఒకటవ తేదీనుంచి అమలులోకి వస్తుంది.

10 లక్షలతో నాటక ప్రదర్శన శాల నిర్మించే కృషి

డిసెంబరులో సినీతారల సాంస్కృతిక ప్రదర్శనలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 26 — పది లక్షల రూపాయల వ్యయంతో సంగీత నాటక అకాడమీ నిర్మించాలని సంకల్పించిన నాటకశాల నిధి సేకరణకై డిసెంబరు 28 వ తేదీన తెలుగు సినీతారల సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటుచేసినట్టు అకాడమీ సంయుక్త కార్యదర్శి శ్రీ బి. కృష్ణంరాజు ప్రకటించారు.

హైదరాబాద్‌లో జరిగే ఈ సాంస్కృతిక ప్రదర్శనలకు ప్రముఖ నటీమణి శ్రీమతి జమున రమణరావు నాయకత్వం వహిస్తారు. అంతర్జాతీయ మహిళా సంవత్సరాన్ని పురస్కరించుకొని ఈ ఉత్సవాలలో అందరూ మహిళా సినీతారలే పాల్గొంటారు.

ఈ ప్రదర్శనల ద్వారా లక్షన్నర రూపాయలు వసూలుచేయడానికి ప్రణాళిక సిద్ధం చేశారు. రెండున్నర లక్షం రూపాయలు తిరుమల-తిరుపతి దేవస్థానం యాజమాన్యవర్గం ఇవ్వడానికి అంగీకరించింది.

ఒక లక్ష రూపాయలు ప్రస్తుతం అకాడమీవద్ద వున్నాయి. మిగతా అయిదు లక్షం రూపాయలు ప్రతి జిల్లాలో నాటకశాలల నిర్మాణపథకంలోనుంచి ప్రభుత్వం ఇవ్వగలదని శ్రీ కృష్ణంరాజు తెలియజేశారు.

ఇటాలియన్ జెట్ విమానాలకు ప్రమాదం

బాన్, సెప్టెంబర్ 26— పశ్చిమ జర్మనీ-లక్సెంబర్గ్ సరిహద్దు సమీపంలో నాలుగు ఇటాలియన్ "ఎఫ్-104" జెట్ ఫైటర్ విమానాలు నేడు కూలిపోయినవి. నలుగురు పైలెట్లు మరణించారు.

కనిపించుట లేదు

నా. హెచ్. వి. అనంతరామయ్య, వయస్సు: సుమారు 25, ఎత్తు 6 అ. చామనచాయ. చదువు బి.యస్‌సి. నీవు వెళ్ళిన నాటినుండి మీ అమ్మ, నేను అస్వస్థులమై మనశ్శాంతి లేక బాధపడుచున్నాము. నీకు ఎలాంటి ఆటంకము లేదు. అమ్మాయి వివాహం నిశ్చయించినాము. వెంటనే రావలసింది. మనవి:-పై వివరములు గల అబ్బాయి అచూకి తెలిపిన వారికి బహుమతి.

చింతలపల్లి వెంకట సుబ్బయ్య,
మార్కాపురం. ప్రకాశం జిల్లా, తేదీ 16-8-75

గోక్కోవాలని అనిపిస్తోందా...???

దురదను నిర్మూలించే

దురదనాశక ఆయింట్‌మెంటు వాడండి

దురద మరియు చర్మ రోగాల నుండి వెంటనే ఉపశమనం కలిగిస్తుంది. డాక్టర్లు ఎల్లప్పుడూ నిపారను చేసే సంతులితమైన పౌడరు లేపన.

10 మరియు 25 గ్రా. ట్యూబు ప్యాకింగులలో దొరకుతుంది.

జండు ఉత్పాదన

3 BROTHERS ITEL

"అమ్మా! ఒకముద్ద అన్నం పెట్టించండి తల్లీ"
భర్త ఆకలి తీరుటకోసం
ఆత్మగౌరవం చంపుకుని
యింటింటి ముందు
చెయ్యిచాచి యాచించింది-
రాధ.
ఆగర్భశ్రీమంతుడు గోపీ
యిల్లాలైన రాధకి ఆ గతి
ఎందుకు పట్టింది? అందుకు
కారకులెవరు?
అక్టోబర్ 3 న విడుదలవుతున్న
మురళీకృష్ణా ఎంటర్‌ప్రైజెస్ వారి
"పిచ్చోడి పెళ్ళి" లో చూడండి.



సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్

(భారత ప్రభుత్వ అధ్వర్యంలోవున్న సంస్థ)

టెండరు నోటీసు

వివిధమైన డిపాజిటర్ల నుండి దిగువ నీయబడిన విధంగా సెంట్రల్ వేర్‌హౌస్‌లవద్దవున్న ఆహార పదార్థాలు, ఎరువులు మొదలగునవి హాండ్లింగ్ మరియు ట్రాన్స్‌పోర్టుకు కంట్రాక్టుగా నియమింపబడుటకు సీల్డు వర్ టెండర్లు టెండర్లు ది సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ (భారత ప్రభుత్వ అధ్వర్యంలోఉన్న సంస్థ) చే కోరబడుచున్నవి.

సెంట్రల్ వేర్ హౌస్‌యొక్క పేరు	టెండర్ ఫారం అమ్మే తేదీ	టెండర్ ఫారం స్వీకరించు తేదీ	టెండర్ తెరచు తేదీ	టెండర్ తెరచు సమయం
కడప	29-9-1975	10-10-1975 సాయంత్రం గం. 5-00	13-10-1975 సాయంత్రం గం. 3-00	13-10-1975 సాయంత్రం గం. 3-30
విజయవాడ	29-9-1975	10-10-1975 సాయంత్రం గం. 5-00	15-10-1975 సాయంత్రం గం. 3-00	15-10-1975 సాయంత్రం గం. 3-30

ఆ యా సెంట్రల్ వేర్‌హౌసుల నందలి ఆఫీసర్ ఇన్‌ఛార్జి నుండి రు. 15/-(పదిహేను రూపాయలు మాత్రం) నగదురూపంలో (వాపసు ఇవ్వబడనిది) చెల్లించి పొందవచ్చును.

పూరి చేయబడిన టెండర్లుక్లోజీలువేసిన కవరులో, ఆ యా అధికారిచే ఇవ్వబడిన సాల్వెన్సీ సర్టిఫికెట్ లేక పైన చెప్పిన కార్యక్రమం ప్రకారం ఆ వేర్‌హౌస్‌ల ఆఫీసర్ ఇన్‌ఛార్జి వారికి బ్యాంకి రిఫరెన్సు చేరునట్లు పంపి కవరుపై పనియొక్క పేరు వ్రాయవలెను. టెండర్లు అప్పటికి హాజరుకాబడిన టెండరర్ల సమక్షమున తెరువబడును.

(సం) పి. నాగేశ్వరరావు,
రీజినల్ డైరెక్టరు.
ఫోన్: నెం. 36114

హైదరాబాద్-500 004
16-9-1975

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawa da-10.
Editor : Narla Venkateswara Rao. Resident Editor : Nandury Ramamohana Rao.